


# విద్యతో పాటు క్రీడల్లోనూ.. విద్యార్థులు రాణించాలి

ఆకస్మిక తనిఖీల్లో కలెక్టర్ అంకిత్ ఆదేశాలు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 12, ఆగస్టు 2026 | 16 పేజీలు



తూము గేట్లను బడితలతో ఎత్తిపట్టారెందుకో
పరికరాలను దొంగలు కోసుకుపోయారట
మరి పోలీస్ కంప్లయింట్ ఇచ్చారా
నష్టనివారణ చర్యలేం చేపట్టారు
కాలువల్లో అనేక చోట్ల నాణ్యతా లోపాలు
లైనింగ్ లేక కోతకు గురవుతున్న అంచులు
అడుగడుగునా లోపభూయిష్ట నిర్మాణాలు

# ఇంజనీరింగ్.. పనితనమిదేనా..?

## వేలకోట్ల సీతారామా కాలువలకు "మోటు వైద్యం"

అశ్వారావుపేట/ప్రభాతవార్త : ఒకటా రెండా ఏకంగా ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రధాన కాలువలపై కొన్ని చోట్ల ఇంజనీర్లు అనుసరిస్తున్న "నాటు వైద్య" విధానం ఆశ్చర్యం కలిగిస్తున్నది. "స్మాల్‌స్కేల్ వియర్ అండ్ రెగ్యులేటరీ" గేట్ల ఆపరేషన్‌కి బడితెలను ఉపయోగించి, మోకులతో లేపి కట్టి మెయిన్ కెనాల్‌నుంచి వాగుల్లోకి నీటిని మళ్ళిస్తుండటం ఓ అధునాతన సాంకేతిక ఇంజనీరింగ్ విప్లవంగా చెప్పుకోవచ్చేమో. బిజి కొత్తూరు ముల్కలపల్లి మధ్యన ఈ వింత దర్శనమిస్తుంది.

కాలువల ప్రయాణ మార్గానికి అడ్డంగా ఎదురయ్యే సహజసిద్ధమైన వాగుల ఉనికిని బలోపేతం చేసేందుకు ఇలాటి పద్ధతిని అనుసరిస్తుండటం మనందరికీ తెలిసిందే. కాలువల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు ఎక్కడైతే వందల




# డీలర్లే.. మిల్లర్లు..!

మిల్లులో ధాన్యం అమ్ముకొని రేషన్ బియ్యం తో బొక్కలు పూడ్చుకోవాలని చూస్తున్న కొందరు మిల్లర్లు.?

బినామీలతో దందా సాగిస్తున్న కేటుగాళ్ళు.

కొందరిపై దాడులు.. మరికొందరికి రాచబాటలు.

తనిఖీ అధికారుల్లో ఎందుకో..?

మాఫియాకు అండదండలు అందిస్తున్నది ఎవరు.?

పదుల సంఖ్యలో కేసులు ఉన్నా పిడి యాక్ట్ నమోదు చేయరా.?

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా కేంద్రంలో రేషన్ మాఫియా దాన్ల అవతారం ఎత్తిన కొందరు అక్రమార్కులు హవా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఇప్పుడు జిల్లాలో నీరుగారిపోయింది. రేషన్ బియ్యం ఆక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులతో పాటు ప్రత్యేక విభాగాలను రంగంలోకి దింపినా అడపాదడపా వాహనాలను పట్టుకుని నామ మాత్రం కేసులు నమోదు చేసి వెంటనే విడుదల చేస్తున్నట్లు జిల్లాలో బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎలినినో తీవ్రత దృష్ట్యా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ రేషన్ ఒకేసారి డీలర్లు లబ్దిదారులకు పంపిణీ చేయడంతో ఇక వారి పంట పండింది. డీలర్లు ఇతర వ్యక్తుల నుంచి కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా జిల్లా సరిహద్దులుదాటిస్తున్నారు.

# పారిశుధ్యంపై కమిషనర్ కొరడా!

డ్రైన్ల ప్రక్షాళనకు 10 రోజుల స్పెషల్ డ్రైవ్

డంపింగ్ యార్డుపై సీసీ కెమెరాల నిఘా

పనిచేయని ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు

అవసరమైతే కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాలు

నిర్లక్ష్యంపై షోకాజ్.. రోజూ ఏటీఆర్

పారిశుధ్య వాహనాలపై ఇక కఠిన పర్యవేక్షణ

నగర శుభ్రతలో అలసత్వానికి నో ఛాన్స్!



ఖమ్మం అర్బన్, ప్రభాతవార్త:
నగర పారిశుధ్య నిర్వహణపై ఖమ్మం నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. డ్రైన్లలో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించేందుకు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య గ్యాంగులతో డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. స్వీపింగ్, ఫాగింగ్, డంపింగ్ యార్డు నిర్వహణ, పారిశుధ్య వాహనాల వినియోగంపై మంగళవారం నిర్వహించిన సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2వ పేజీలో...




## ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తే ప్రజలు బుద్ధి చెబుతారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు

## సత్తుపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ 12 లక్షల విలువైన సేవాకార్యక్రమాలు

హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర్

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

## డీలర్ లే మిల్లర్లు..!

### మొదటి పేజీ తరువాయి..

అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం ఖానాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ప్రస్తుతం రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం ఇప్పటికే తన కుటుంబ సభ్యుల పేర్లతో రెండు రేషన్ డీలర్ షాపులు నిర్వహిస్తూ చింతకాని మండలంలో ఓ రైస్ మిల్లును నిర్వహిస్తూ.. తాజాగా పాపటిపల్లి ప్రాంతంలో మరో నూతనంగా రైస్ మిల్ నిర్మాణం చేపట్టాడు. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి లబ్ధిదారులకు అందించడంతో ప్రస్తుతం భారీగా అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు తిరిగి అదే బియ్యాన్ని మిల్లర్లకు ప్రభుత్వం అందించే ధాన్యం కింద లెక్కల్లో చూపిస్తూ బురిడీ కొట్టిస్తున్నట్లు భారీగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం రూరల్ మండలం ఇదిలాపురం ప్రాంతంలో ఉన్న మిల్లులో ఇటీవల అధికారులు సోదాలు నిర్వహించగా అందులో రేషన్ బియ్యం బయటపడగా సదరు రేషన్ డీలర్ వంపించినవేనని అధికారులు అనుమానించి విచారణ చేస్తున్నట్లు సమాచారం. ముదిగొండ మండలం స్వర్ణపురం ప్రాంతంలోని ఉన్న మిల్లులోను ఇటీవల రేషన్ బియ్యం నిల్వలు బయటపడడం అధికారులు నమోదు చేయడం, ఖానాపురం ప్రాంతంలో నే ఓ బినామి ని ఏర్పరచుకున్న సదరు రేషన్ డీలర్ స్థానికంగా చిరు వ్యాపారులు అతడికే సరుకు ముట్ట చెప్పాలని ఒత్తిడి చేయడం తన ఇంటి వద్ద కౌంటర్ ఓపెన్ చేసి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సదరు బినామీపై ఖమ్మం, చింతకాని, ముదిగొండ, రఘునాథపాలెం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అతనిపై పలు కేసులు నమోదై ఉన్నాయి. భారీగా డంపు నిల్వలు చేసి లారీలతో తోలకాలు జరిపితే అనుమానం వస్తుందని, అధికారులకు మామూళ్ళు ముట్టజెప్పాలని బొలెరోలు కార్లలో రేషన్ బియ్యం బస్తాలను నింపుకొని ప్రతిరోజు ఖమ్మం నుంచి భారీగా రేషన్ బియ్యం బస్తాలను రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది.

**బెదిరింపులు, దాడులకు తెగబడుతున్న రేషన్ మాఫియా**

రేషన్ బియ్యం అక్రమ రవాణా లో ఆరి తేరిన నగర శివారు ధంసలాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి, ముదిగొండ ప్రాంతానికి చెందిన అతని సోదరుడు కొందరు డీలర్లను, అధికారులను సైతం బెదిరింపులకు పాల్పడుతూ తమ దారికి తెచ్చుకుంటున్నారని, తమ మాట వినని వారి పై దాడులకు సైతం తెగబడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనా వీరి వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోవడం..? సదరు వ్యక్తులకు అండ దండలు అందిస్తున్నది ఎవరనే చర్చ సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి..



## విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తి పెంపొందించడానికి క్విజ్ పోటీల నిర్వహణ

**-విద్యార్థినీ విద్యార్థులులో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి**

**-ఐటీడీఏ పీవో బి రాహుల్**

**దుమ్ముగూడెం,ఆగస్టు 11 (ప్రభాతవార్త):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపకశక్తి వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడమే కాక పోటీ తత్వంతో మేధాశక్తిని పెంపొందించుకోవడానికి క్విజ్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు మంగళవారం దుమ్ముగూడెం మండలం రేగుబల్లి 1 లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో పాఠశాల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహణ సందర్భంగా ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో జరుగుతున్న క్విజ్ పోటీలను పరిశీలించారు ఈ సందర్భంగా పిఓ రాహుల్ విద్యార్థినిలకు పలు సూచనలు ఇస్తూ చదువుతోపాటు ఖాళీ సమయాలలో విద్యార్థినీలు ఒకరికి ఒకరు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన ప్రశ్నలు మరియు సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు వేసుకొని జవాబులు చెప్పుకోవడం వలన పాఠాలు ఉపాధ్యాయులు బోధిస్తున్నప్పుడు కూడా సులభంగా అర్థమవుతుందని అలాగే పరీక్షలు సమయంలో కూడా ఎటువంటి భయాలు గాని సందేహము గాని మనసులో రాకుండా పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ గ్రేడ్లలో పాస్ కావచ్చని ఆయన అన్నారుగిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల వారిగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయని ఆ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఒక్కొక్క పాఠశాల నుండి నలుగురు చొప్పున ఎంపిక చేసి ఏటీడీఏవోల పరిధిలో క్విజ్ పోటీలలో ఎంపికలు జరుగుతున్నాయని ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 13న ఐటీడీఏ పరిధిలో జరిగే క్విజ్ పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు ఐటీడీఏ పరిధిలో జరిగిన క్విజ్ పోటీలలో గెలుపొందిన పాఠశాలలకు పాఠశాల అభివృద్ధి కోసం మొదటి స్థానం రెండవ స్థానం గెలిచిన పాఠశాలలకు నగదు పురస్కారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటిడిఏవో రాధమ్మ, పాఠశాల హెచ్ఎం సావిత్రి, భద్రాచలం ఏటిడిఏ పరిధి లోని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై కమిషనర్ కొరడా!

**డంపింగ్ యార్డుపై నిఘా!**

**ప్రవేశద్వారం, ప్రాంగణంలో సీసీ కెమెరాలు**

డంపింగ్ యార్డు నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రవేశ ద్వారం, అంతర్గత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. యార్డులోని అంతర్గత రహదారులను పరిశీలించి మరమ్మతులు, అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేసి ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. నిర్వహణ, పరిశుభ్రత, పర్యవేక్షణలో లోపాలపై సంబంధిత ఇన్చార్జికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.



**పని చేయని ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు**

**అవసరమైతే మరో 10 యంత్రాల కొనుగోలు**

వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పనిచేయని యంత్రాలను వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అవసరాన్ని బట్టి కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పారిశుధ్య వాహనాలపై కఠిన నిఘా**

**డ్రైవర్ల విధులు, వాహనాల వినియోగంపై సమీక్ష**

మున్సిపల్ వాహనాలపై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ల నియామకం, విధుల కేటాయింపును సమీక్షించాలని కమిషనర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు సహా అన్ని పారిశుధ్య వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్ లేదా కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**బాధ్యతలు మార్పు.. పర్యవేక్షణ పెంపు**

**డంపింగ్ యార్డు, ఏబీసీ, కంపోస్ట్ షెడ్కు ప్రత్యేక అధికారులు**

పారిశుధ్య విభాగంలో బాధ్యతలను స్పష్టంగా కేటాయిస్తూ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. డంపింగ్ యార్డు బాధ్యతలను శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అఫ్జాద్ పాషా అఫ్జాద్, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కార్యక్రమ బాధ్యతలను శానిటరీ ఇన్స్పెక్టర్ పి. శంకర్, కంపోస్ట్ షెడ్ బాధ్యతలను శానిటరీ ఇన్స్పెక్టర్ కె. మల్లయ్యకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు.

**రోజూ ఏటీఆర్ ఇవ్వాల్సిందే!**

**అధికారులపై జవాబుదారీతనం పెంచిన కమిషనర్**

పారిశుధ్య పనుల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రతి అంశంపై తీసుకున్న చర్యల వివరాలతో రోజువారీ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్) సమర్పించాలని స్పష్టం చేశారు.

**వీధి.. డ్రెయిన్.. డంపింగ్ యార్డు!**

**నగర పారిశుధ్యంపై సమగ్ర ప్రక్షాళనకు కార్యాచరణ**

నగరంలోని పారిశుధ్య సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేలా అధికారులు కార్యాచరణ రూపొందించుకోవాలని కమిషనర్ సూచించారు. డ్రైన్లలో మురుగు, చెత్త తొలగింపు నుంచి డంపింగ్ యార్డు నిర్వహణ, ఫాగింగ్, స్వీపింగ్, పారిశుధ్య వాహనాల వినియోగం వరకు అన్ని అంశాలపై సమీక్షించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది విధుల కేటాయింపు, పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

**నిర్లక్ష్యానికి నో ఛాన్స్!ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలే లక్ష్యం**

నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని కమిషనర్ స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం, నిర్లక్ష్యంపై బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ, క్షేత్రస్థాయి పర్యవేక్షణను పెంచాలని సూచించారు.

## దేశభక్తి స్ఫూర్తితో బీజేపీ ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ

**కదంతొక్కిన బీజేపీ శ్రేణులు**

**ప్రకాశం స్టేడియం నుంచి మార్కెట్‌యార్డ్ వరకు భారీ ప్రదర్శన**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.



రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో ర్యాలీ చేపట్టారు. ఉదయం 9.30 గంటలకు ప్రకాశం స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్‌యార్డ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు,




విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల నిరసన ర్యాలీ

**నెల్లిపాక పిఎసిఎస్ చైర్మన్ బేషరతు గా క్షమాపణ చెప్పాలి.**

**అక్రమ కేసులు ఉపసంహరించాలి.**

**పత్రికా స్వేచ్ఛను కాపాడాలి**

**ఐజెయు,టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు**

అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 11:

జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ పిర్యాదులని వెంటనే ఉపసంహరించుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టులను బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొంటూ, జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ అనుచిత వ్యాఖ్యలను చేసిన నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అశ్వాపురం మండల జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. హెవీ వాటర్ ప్లాంట్ గౌతమీనగర్ కాలనీ గేటు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అశ్వాపురం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ సూర్యప్రకాష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్



వెలమ మరియు ఐజేయు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు పిండిగ వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని, వార్తలను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులను రాజకీయ కార్యకర్తలుగా చిత్రీకరించడం సరికాదన్నారు. జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం, విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై కేసులు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని అన్నారు. జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొన్న వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని తుక్కాని మధుసూదన్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ ఫిర్యాదులను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం అవసరమైతే ఐక్యంగా మరింత పెద్ద ఎత్తున



ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు మణుగూరు డిఎస్పి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిజూరినీ జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ములకలపల్లి గోపినాథ్, పర్స బోయిన రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ పుష్పగిరి, గిగేజూరి ।రిగే నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రెడ్డి మహేష్ కుమార్, వివిధ ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు కూరపాటి చలపతిరావు, కల్లూరి నరసింహారావు అశ్వాపురం మండలంలోని వివిధ ప్రెస్ క్లబ్ ల జర్నలిస్టులు మేడవరపు సుధీర్, లెనిన్ విజయ్ కుమార్, వెంకట్రావు, అర్జున్, నరేష్, నగేష్ ,కోటి నాగరాజు, సాంబి రెడ్డి ఏడుకొండలు, తూము సత్యం, తోట అశోక్, బండారి బలరాం, మెట్రో శీను, ఏకాంబరం, కె.వి. రెడ్డి, ఓం ప్రకాష్, బాబు, నాగరాజు, అన్న బోయిన సతీష్, గడకారి రామకృష్ణ, గంగరాజు, జూపల్లి కిరణ్, నయీం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై భర్త కత్తితో దాడి

**-భార్య కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు**

దుమ్ముగూడెం,ఆగస్టు 11 (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ నివసిస్తున్న తుర్రం మహేశ్వరి పై భర్త తుర్రం శివాజి తోట కత్తితో కాళ్లు చేతులపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. దీంతో ఆమె రెండు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మహేశ్వరిని తరలించారు. మంగళవారం ఉదయం డ్వాక్రా డబ్బులు చెల్లించేందుకు బాధితురాలు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి బైరాగులపాడు గ్రామం వెళ్ళింది. ఈ



క్రమంలో మాటు వేసిన భర్త శివాజీ తనతో



తీసుకువచ్చిన తోటకత్తితో ఆమెపై దాడి చేశాడు. గత కొన్ని సంవత్సరాలుగా భార్య భర్తల మధ్య తగాదాలు నెలకొని ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి నిందితుడు శివాజీను అదుపులోకి తీసుకున్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ˘ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ 40వ రోజు ఆందోళన

˘పాల్వంచ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏహెచ్‌పీ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్), సీహెచ్‌పీ (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో మంగళవారం 40వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రైవేటీకరణ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకులు డి. ఉమామహేశ్వరరావు, బ్రహ్మజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్,



మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్రకళాధర్, ప్రకాష్, పావని, లక్ష్మి, రిజ్వానా, వాహిని తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డల చదువుకు చేతన చేయూత

ˆపాల్వంచ, ఆగష్టు 11 ప్రభాతవార్త:

విద్యకు దూరం కాకుండా వలస ఆదివాసి గ్రామాల విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పాల్వంచ మండలం నర్సంపేట మండల పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కొంగర రామచంద్రరావు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రూప్లా నాయక్ అధ్యక్షతన జరిగింది. రాజీవ్ నగర్ వలస ఆదివాసి గ్రామం నుంచి నర్సంపేట పాఠశాలకు వచ్చి చదువుకుంటున్న 35మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి. శైలజ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. వలస ఆదివాసి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక



ఇబ్బందులను అధిగమించి విద్యను కొనసాగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు అన్నపూర్ణ, భద్రయ్య, సునీత, మడివి పండు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం బీహార్ కు చెందినవలస కూలిగా గుర్తింపు హత్య కోణంలో పోలీసుల కేసు దర్యాప్తు



మధిర ఆగస్టు 11 ప్రభాత వార్త

మధిర పట్టణ శివారు ప్రధాన రహదారి సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. ఒంటిపై తీవ్రమైన గాయాలతో పాటు రక్తస్రావమైన పరిస్థితిలో విగతాజీవిగా పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు మధిర పట్టణ పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న మధిర పట్టణ సీఐ దోమల రమేష్ రూరల్ సిఐ మధు పంచనామా నిర్వహించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుతఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతి చెందిన వ్యక్తి బీహార్ కు చెందిన వలస కూలీ ఎండి తాలీమ్ (45)గా గుర్తించారు. ఇతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన తునికిపాడు ఊటుకూరు గంపలగూడెం ప్రాంతాలలో వలస కూలీగా కుటుంబంతో సహా పనిచేస్తుంటాడని విచారణలో పోలీసులు గుర్తించారు. ఇటీవల కాలంలోనే కుటుంబంతో సహా ఖమ్మం కు వెళ్లి ఖమ్మంలోని జెడ్పీ సెంటర్ ప్రాంతంలో అస్త్ర ఎంబ్రాయిడరీ బోటిక్ సెంటర్లో పనిచేస్తున్నాడని తెలిసింది. కాగా ఇతను సోమవారం ఊటుకూరు ప్రాంతానికి వచ్చినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతను అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ దోమల రమేష్ తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి శవపంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## స్టేట్ బ్యాంక్ ఉన్నతాధికారిపై ఉద్యోగిని ఫిర్యాదు కేసు నమోదు

మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త

బ్యాంకులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారి తప్పుడు ధోరణితో మాట్లాడిన విషయమై మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఆలస్యంగా తెలిసిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిరిపురం బ్రాంచ్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగిని విధి నిర్వహణలో భాగంగా జరిగిన జూమ్ మీటింగ్ కార్యకలాపాలలో తన పట్ల జరిగిన అలసత్వంపై బ్యాంకు ఉన్నతాధికారిగా ఉన్న శ్రీనివాసరావు తో ఫోన్లో వివరణ ఇచ్చే క్రమంలో ఆయన తన పట్ల అనుచితంగా తన వ్యక్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన విషయమై ఆవేదనకు గురైన సదరు ఉద్యోగిని సోమవారం మధిర పట్టణ పోలీస్ లకు సంఘటనపై ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారి పై ఒక ఉద్యోగిని ఫిర్యాదు చేయడంతో ఏ అంశం బ్యాంకు ఉద్యోగుల లో చర్చనియాంశంగా మారింది.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ ఫలితాల విడుదల

భద్రాచలం, ఆగస్టు 11(ప్రభాతవార్త):



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఏప్రిల్/మేలో నిర్వహించిన 2,4 సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేంద్రసింగ్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రాజేంద్రసింగ్.. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్, అధ్యాపక బృందాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఏఈడీపీ కోర్సులు, విద్యార్థుల ప్రాజెక్టులు, అడ్మిషన్ల ప్రక్రియపై విద్యార్థులకు పలు సూచనలు, వివరాలను అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ విద్యార్థుల విద్యా ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సారపాక ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం

**-అధ్యక్షుడిగా గుర్రాల సుదర్శన్ ఏకగ్రీవ ఎన్నిక**

సారపాక, ఆగస్టు 11 (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండల ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సారపాక పల్లె ప్రకృతి వనంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో 45 మంది సభ్యులతో నూతన యూనియన్‌ను ఏర్పాటు చేశారు. యూనియన్ అధ్యక్షుడిగా గుర్రాల సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా భూక్య సూర్యం, కార్యదర్శిగా రవి, జాయింట్ సెక్రటరీగా సోమనబోయిన రాంబాబు, కోశాధికారిగా జక్కం సత్యనారాయణ, ట్రెజరర్‌గా కాటిబోయిన నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు తీర్మానాలు చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ట్రాలీ ఆటోలకు లోడింగ్ కేటాయించరాదని నిర్ణయించారు. యూనియన్‌లోని ఆటోలకు సీరియల్ ప్రకారం లోడింగ్ కేటాయించి, ప్రతి సభ్యుడికి సమాన అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. యూనియన్ నియమ నిబంధనలను ప్రతి సభ్యుడు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై యూనియన్ పరంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సభ్యత్వ రుసుము రూ.500గా, ప్రతి నెలా సభ్యులు రూ.200 చొప్పున చెల్లించేలా నిర్ణయించారు. యూనియన్ నిధులను సభ్యుల సంక్షేమానికి వినియోగించాలని నిర్ణయించారు. సభ్యుల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైనా, అనుకోని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా యూనియన్ తరఫున ఆర్థిక సహాయం అందించాలని తీర్మానించారు. నూతన అధ్యక్షుడు గుర్రాల సుదర్శన్ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో యూనియన్‌ను ఐక్యంగా, క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సభ్యుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా యూనియన్‌ను బలోపేతం చేస్తామని, ట్రాలీ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# రెండు నెలల్లో సబ్‌స్టేషన్ పూర్తి

**5 వేల కుటుంబాలకు విద్యుత్ సమస్యకు చెక్**

భద్రాచలం, ఆగస్టు 11(ప్రభాతవార్త):

ఐటీడీఏ కాంప్లెక్స్ పరిధిలో నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేసి మరో రెండు నెలల్లో పూర్తి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం వెనుక 30 కుంటల ఖాళీ స్థలంలో జరుగుతున్న సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఐటీడీఏ నివాస గృహాలు, శివారు కాలనీల్లో తక్కువ వోల్టేజీ, విద్యుత్ సమస్యల కారణంగా ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతింటున్నాయని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు సుమారు రూ.3 కోట్ల వ్యయంతో మార్చిలో సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పనులు వేగంగా సాగుతున్నాయని, రెండు నెలల్లో పూర్తి చేసి విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే భద్రాచలం పట్టణంతోపాటు శివారు కాలనీల్లో విద్యుత్ సమస్యలు తగ్గి సుమారు 5 వేల కుటుంబాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని డేవిడ్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ విద్యుత్ శాఖ అధికారి వేణు, సిబ్బంది పాల్గొన్నారు.



## చందా హనుమంతరావుకు బార్ అసోసియేషన్ ఘన నివాళి

భద్రాచలం క్రైమ్, ఆగస్టు 11(ప్రభాతవార్త):



భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు చందా హనుమంతరావు మృతికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభ నిర్వహించారు. బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాభవాని మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో చందా హనుమంతరావు అందించిన సేవలు, పాటించిన విలువలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి న్యాయవాద సమాజానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, లేడీ రిప్రజెంటేటివ్ తరుణి, మాజీ అధ్యక్షుడు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, ముత్యాల కిషోర్, పేరాల నాగరాజు, బండారు అరుణ్‌చంద్, అవులూరి సత్యనారాయణ, కే.అరుణశ్రీ, పామరాజు తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య**

భద్రాచలం అర్బన్, ఆగస్టు 11( ప్రభాత వార్త):



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్‌బీఐ చర్ల రోడ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య పిలుపునిచ్చారు. పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి- భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్‌బీఐ చర్ల రోడ్ బ్రాంచ్ ఎదుట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీ సత్య మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వానిదే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు డా. గోళ్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఎస్‌బీఐ క్యాష్ ఆఫీసర్ మల్లారెడ్డి, సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, దాతలు, వృక్ష ప్రేమికులు, స్థానికులు పాల్గొన్నారు.

## బీపీఎల్‌కు పునాది వేసి.. వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన మహనీయుడు కే.ఎల్. చుగ్

**-ఆయన సేవలు చిరస్మరణీయం.. ఘనంగా నివాళులర్పిద్దాం**

**-డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి**

సారపాక, ఆగస్టు 11 (ప్రభాతవార్త):

భద్రాచలం పేపర్ బోర్డ్స్ (ప్రస్తుత ఐటీసీ పీఎస్పీడీ) కర్మాగారానికి పునాది వేసి, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించిన మహనీయుడు కృష్ణలాల్ చుగ్ (కే.ఎల్.చుగ్) అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు,అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి కొనియాడారు. భద్రాచలం పేపర్ బోర్డ్స్ కర్మాగార నిర్మాణానికి శ్రీకారం చుట్టి పునాదిరాయి వేసి, నిర్మాణ పనులను ప్రారంభించిన కే.ఎల్.చుగ్ కర్మాగారాన్ని పూర్తిచేసి అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. 1979 నాటికి సుమారు 1,860 మంది పర్మినెంట్ ఉద్యోగులు,600 మంది మేనేజర్లు,సుమారు 3,000 మంది కాంట్రాక్ట్ కార్మికులతో పాటు పరోక్షంగా మరో మూడు, నాలుగు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కర్మాగారం కీలక పాత్ర పోషించిందన్నారు. భద్రాచలం పేపర్ బోర్డ్స్ ఫౌండర్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా సంస్థను అభివృద్ధి పథంలో నడిపించిన కే.ఎల్. చుగ్ అనంతరం సంస్థను ఐటీసీ లిమిటెడ్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అంచెలంచెలుగా ఎదిగి ఐటీసీ లిమిటెడ్ ఛైర్మన్‌గా సేవలందించిన ఆయన పారిశ్రామిక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కే.ఎల్. చుగ్ ఇటీవల మృతి చెందడం భద్రాద్రి ప్రాంతానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నాటిన విత్తనం నేడు ఐటీసీ పీఎస్పీడీగా ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన సంస్థగా ఎదిగిందన్నారు. కే.ఎల్. చుగ్ కుటుంబ సభ్యులు ఆయన చితాభస్మాన్ని భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి పొందుతున్న వారు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలపాలని కోరారు. నేడు ఉదయం 8 గంటలకు ఐటీసీ కాలనీ గేటు వద్ద అందరూ సమావేశమై అక్కడి నుంచి వాహనాల్లో గోదావరి నది వద్దకు చేరుకుని చితాభస్మ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలంలోని కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహించే కే.ఎల్. చుగ్ సంతాప సభలో పాల్గొని ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఈ సభకు మాజీ ఐటీసీ డైరెక్టర్, విశ్రాంత అధికారి ప్రదీప్ ధోబ్లెతో పాటు మాజీ ఉన్నతాధికారులు సంజయ్ సింగ్, మంజీత్ సింగ్, ఏ.వి. రావు తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు.



# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో జాప్యం వద్దు

**ప్రతి అంశంపై చర్యలు తీసుకుని**

**నివేదిక ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



**ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 11.**

ఎస్సీ, ఎస్ టి అట్రాసిటీ చట్టం అమలకు సంబంధించిన జిల్లా, మండల, గ్రామస్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు మీ సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమీక్ష నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఆక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాసిల్దారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రతి మండలంలో కనీస 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మన డ్రీం కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ గుర్తింపు కార్డు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాలను నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. తమకు తెలిసిన ఎవరైనా మాదక ద్రవ్యాలు వంటి మత్తు అలవాట్లకు గురైయితే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలల్లో సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలియజేశారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు. పేదలు అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలియజేశారు.ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వ మంజూరు చేసిన పరిహారం త్వరిత గతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే బాధితులకు ఎస్సీ, ఎస్ప్ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తయి నివేదిక అందిన తర్వాత ఏ ఫైల్ ను పెండింగ్ లో ఉంచరాదని, పరిహార ఫైళ్లను ప్రాధాన్యత ప్రతిపాదిగా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టి అట్రాసి చట్టం కింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని కలెక్టర్ సూచించారు. కోర్టులో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలో అప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయమందుల సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సిపి సునీల్ దట్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టి అట్రాసిక్ చట్టం కింద 62 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలి, 53 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్ టి అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎస్సీ, ఎస్ప్ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు బి ఏ ఎస్ పథకాన్ని విస్తరించి నందుకు జిల్లా కలెక్టర్లు అభినందించారు. ఎస్సీ, ఎస్టి విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రసాదించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటేటర్ విజయలక్షి ్మ, ఎస్సీ, అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిని జి జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, డిఆర్డిఒ శ్రీరాం, డీఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, బి డబ్ల్యు ఓ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు సంబంధిత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## యూడిఎఫ్ పనులు వేగవంతం చేయాలి

**-ప్రధాన రహదారులపై ప్యాచ్ వర్క్స్, ఫుట్‌పాత్ పనులను త్వరగా పూర్తి చేయాలి**

**-వర్షాలు, ఎలినోవా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలి**

**-మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం టౌన్,ఆగస్టు11(ప్రభాత వార్త):**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షి ంచి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా యూ డి ఫ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై ఎక్కడైనా ప్యాచ్ వర్క్స్ అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టి అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎలినోవా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైప్‌లైన్లలో లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నీరు వృథాగా పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరద పరిస్థితులపై ప్రత్యేక సమావేశం నిర్వహించి,ప్రభావిత ప్రాంతాల స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది మరియు వాలంటీర్లతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని కమిషనర్ ఆదేశించారు. వాలంటీర్లతో నిరంతరం టచ్‌లో ఉంటూ, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.



# సి.బి.ఎస్.ఇ జాతీయ పోటీలకు హార్వెస్ట్ విద్యార్థి

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 11, ప్రభాత వార్త:**

సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్ ను ఖిఏలూరుఖి లో నిర్వహించిన టేబుల్ టెన్నీస్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని కాంస్య పతకాలు సాధించమేకాక అండర్ 19 బాలుర విభాగంలో మోహిత్ కృష్ణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హార్వెస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి తెలిపారు.ఈ నెల 7 నుండి 9వ తారీఖు వరకు సి.బి. ఎస్.ఇ 7వ క్లస్టర్ గేమ్స్ ఏలూరులోని సి.ఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ లో జరిగిన టేబుల్ టెన్నీస్ పోటీలకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు 40 పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా అండర్17 బాలుర విభాగంలో తమ విద్యార్థులు నిరుపమ్ (9వ తరగతి), చేతన్ (8వ తరగతి),



ధృవ్ (6వ తరగతి) టీమ్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ను సాధించపారు. అలాగే అండర్ 19 బాలుర విభాగంలో అనాస్ ఫాజుల్లా (10వ తరగతి), మానస్ వర్ధన్ (12వ తరగతి), మోహిత్ కృష్ణ (12వ తరగతి) లు కూడా టీమ్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ ను సాధింపారు. మోహిత్ కృష్ణ, వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి అక్టోబర్ లో వడోదర (గుజరాత్) లో జరగబోయే జాతీయస్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలలో ఎంపికయ్యారని తెలియజేశారు. సి.బి.ఎస్.ఇ. క్లస్టర్ గేమ్స్ లో విజేతలయిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ పోటీతత్వాన్ని పెంపొందించడానికి చదువుతోపాటు ఇతర క్రీడాంశాలకు కూడా తగిన ప్రాధాన్యాన్ని ఇస్తూ జాతీయ వేదికలపై హార్వెస్ట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను నిలిపేలా వారికి ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం వల్లనే వెళ్ళిన ప్రతీచోట పతకాలు సాధింస్తున్నామని, విద్యార్థులను విజేతలుగా నిలవడమే లక్ష ్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఎల్ఆర్ఎస్ఎల్ I దరఖాస్తులు పరిష్కరించాలి

**-టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షలో**

**మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**

**ఖమ్మం టౌన్,ఆగస్టు11 (ప్రభాత వార్త):**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా ఎల్ ఆర్ స్ దరఖాస్తుల్లో ఎల్ 1 స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సెప్టెంబర్ 30వ తేదీలోగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత టైమ్‌బాండ్‌లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అనుమతుల ప్రక్రియలో జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు.గ్రీవెన్స్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా అటెండ్ చేసి, నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.






# కార్మిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

## సింగరేణి నూతన అధికారులను కలిసి సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో నాయకులు జీఎం పర్సనల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్, జీఎం అజయ్‌కుమార్, జీఎం ఎడ్యుకేషన్ గడిపెల్లి రాజేంద్రప్రసాద్‌లను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల



సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలో కార్మికులకు సంబంధించిన పలు సమస్యలు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందని నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం జరిగేలా యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరిస్తే సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ అంశాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపాలకుల రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు కత్తెర్ల రాములు, ఆఫీస్ బేరర్లు సందేబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, ఎం.ఆర్.కె. ప్రసాద్, సురేందర్, నాయకులు మెంగన్ రవి రాజకుమార్, భరణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నేత గట్టయ్య ను సన్మానం

### శుభాకాంక్షలు తెలిపిన బిఎంఎస్ నేత మొగిలి పాక

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:



ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శిగా నియమితులైన జె. గట్టయ్యను కార్మికులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్మెంట్ కి చెందిన కార్మికులు బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మొగిలి పాక రవి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా మొగిలి పాక రవి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్వాలిటీ డిపార్ట్మెంట్ లోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కా రాన్ని దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించేందుకు తమ తో కలిసి రావాలని కోరారు. ఆర్ సి హెచ్ పి. హెచ్ ఓ డి లింగ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి, మొగిలి పాక రవి, దివ్య, కేరన్, దేవి, నస్రిన్, పూర్ణచంద్రరావు, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### కాంగ్రెస్ నూతన కమిటీలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. చంద్రాలగూడెం, రేగులగూడెం, మల్లారం, లక్ష్మీ దేవిపల్లి, ఉల్వనూరు, మందరికలపాడు, మొండికట్ట (సత్యనారాయణపురం), కారెగట్టు, ప్రభాత్‌నగర్ (రెడ్డిగూడెం), యానంబైల్, కిన్నెరసాని గ్రామాల్లో పర్యటించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల నియామక కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ కమిటీలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగిరెడ్డి భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచులు వాసం రుద్ర, వజ్జ లలిత, కోర్స విజయ, మొక్కటి ధనలక్ష్మి, కుంజా సుధాకర్, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కొండం వెంకన్నగౌడ్, బాలినేని నాగేశ్వరరావు, వాసం మంగయ్య, చౌగాని పాపారావు, బరపటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వజ్జ నరేష్, తండా సూరయ్య, పడిగ కోటేశ్వరరావు, వర్సా నారాయణ పాల్గొన్నారు.



## ఏరియాలో డైరెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త: మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సీ.హెచ్. వెంకటరమణను డైరెక్టర్ (పి!!పి) శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని గనుల వారీగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రాజెక్టుల పురోగతి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు నాణ్యత, రవాణా, యంత్రాల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. ఆయా విభాగాల అధికారులు తమ విభాగాల పురోగతిని డైరెక్టర్ (పి!!పి)కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు గనుల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత



ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని సూచించారు. కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనకు సమష్టి కృషితో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు తో పాటు ఏరియా జీఎం సీ.హెచ్. వెంకటరమణ, ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఏజెంట్ పీవీకే రామ్ భరోస్ మహతో, ఫైనాన్స్ (ఏజీఎం) బిజిత్, ,ఏజీఎం (సివిల్)రామకృష్ణ , డిజీఎం (ఐఈడి) యోహన్, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పీసా మొబిలైజర్లు పెండింగ్ వేతనాల విడుదలకు అర్జీ

పాల్వంచ, ఆగస్టు 11, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి అనూషను పీసా మొబిలైజర్లు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పీసా మొబిలైజర్లు తమ సమస్యలను జిల్లా అధికారికి వివరించారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేత నాలను వెంటనే విడుదల చేయాలని, అలాగే పీసా మొబిలైజర్లకు కనీస వేతనంగా నెలకు రూ.18 వేల చెల్లించేలా ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను తెలియజేయాలని అధికారిని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇస్లావత్ లాలు, వజ్జా రమణ, వీణారావు, పుల్లారావు, రమేష్, సబిత, పద్మ, పార్వతి, వెంకటేశ్వర్లు, మోహన్ పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసి చేపించుకోవాలి

కొత్తగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ రంగ ఎల్‌పిజి సరఫరా కంపెనీలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ల ఇకెవైసీని పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన నేపథ్యం లో సింగరేణి సూపర్ బజార్ (ఎస్సీసీ స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్‌పిజి గ్యాస్ తీసుకునే వినియోగదారులు అందరూ కూడా ఇకెవైసీని పూర్తి చేయాలని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ !! పిఎం జి.వి.కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. సింగరేణి సూపర్ బజార్ (ఎస్సీసీ స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ , ఎల్‌పిజి సరఫరాకు సంబంధించిన ఇకెవైసి ప్రక్రియను 16 ఆగస్టు, 2026 లోగా పూర్తి చేయాలని కోరడమైనది. ఇందుకోసం వారు వెంటనే సింగరేణి సూపర్ బజార్ అధికారులను సంప్రదించడం ద్వారా గానీ, లేదా పైన పేర్కొన్న గ్యాస్ సరఫరా కంపెనీల అధికారిక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అప్‌డేట్ చేసుకోవడం ద్వారా గానీ అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు.

## శాకాంబరి అలంకరణలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు మంగళవారం రోజున శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాస బోనాలు సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని అనేకమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బైరెడ్డి సతీష్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పనుల పేరిట అవినీతిని అరికట్టాలి

## నాసిరకంతో నిర్మిస్తున్న రోడ్లను అండర్ కరెంట్ కేబుల్ పనులను వెంటనే ఆపాలి

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ ముట్టడి.. కార్యాలయం ఎదుట ధర్నా లో

### మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిర పట్టణం లో అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మధిర పట్టణం లో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా మంగళవారం మధిర పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో మధిర పట్టణం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు, సుందరీకరణ జరిగిందని కానీ ఇప్పుడు మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో విధ్వంసం జరుగుతుందని విమర్శించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి గా భట్టి విక్రమార్క కేవలం కమీషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పట్టణం లో ప్రజలకు అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెప్పుకోదగిన అభివృద్ధి పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కనీస నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టానుసారంగా మార్కింగ్ చేసి కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇప్పటికే పట్టణం లోని రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశారని వాటికి మరమ్మతులు చేయకుండానే మళ్లీ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ పేరుతో రోడ్లను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మధిర లో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరైన విధానంలో నడవకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీను అరిగే శ్రీను బొగ్గుల భాస్కర్ రెడ్డి ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి చిత్తారు నాగేశ్వరరావు బిక్కి ప్రసాద్ భువనగిరి నారాయణ పరిష శ్రీనివాస్ ఇక్బాల్ లతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సమస్యలపై వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ కు అందజేశారు.




# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**మధిర ఆగస్టు 11 ప్రభాత వార్త**

మ్తధిర మున్సిపాలిటీలో మధిర పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోనదని కుమార్ కౌన్సిలర్లు విమర్శించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి ని చేపట్టి పట్టణంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ రోడ్డు వైడనింగ్ ఇతర అభివృద్ధి కార్యక్రమాల పారదర్శకత నాణ్యత లోపల పై ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వేదికగా చైర్పర్సన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కమల్ రాజు చేసిన విమర్శలను ఖండించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మధిరకు జరిగింది ఏమీ లేదని,కాంగ్రెస్ హయాంలోనే శరవేగంగా అభివృద్ధి కొనసాగుతున్నదని దీనిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆమె పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణ, బైపాస్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయి సాంకేతిక సూచనలు,నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏ వ్యాపారికైనా, భవన యజమానికైనా ఇబ్బంది కలిగించే ఉద్దేశం మున్సిపాలిటీకి లేదని,50 అడుగుల రోడ్డు విషయంలో నిబంధనలు ఉల్లంఘించామని ఆరోపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ ఉల్లంఘన జరిగిందో ఆధారాలతో చూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దోర్నాల శిరీష, బెజ్జం రాజు, మోదుగు నాగలక్ష్మి, శ్రీపాలశెట్టి వెంకట్రావు, నకిరికంటి రాజేశ్వరి, ములకలపల్లి వినయ్ కుమార్, ధారా నాగార్జున పాల్గొన్నారు.

# భూకబ్జా యత్నాలను అడ్డుకుని రైతుకు రక్షణ కల్పించాలి

## కలెక్టర్‌కు సీతారాం నాయక్ ఫిర్యాదు

**కొత్తగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టు మల్ల గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమిలో అక్రమంగా ప్రవేశించి పంటను ధ్వంసం చేసి, పామాయిల్ మొక్కలు నాటుతూ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు భూక్యా సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతు భట్టు హరి తరఫున కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవో రామకృష్ణకు ఫిర్యాదు ప్రతిని అందజేశారు.గట్టు మల్ల గ్రామ



పరిధిలోని సర్వే నంబర్ 120లో 9.01 ఎకరాలు, 119/ఏ/1లో 1.01 ఎకరాల భూమికి భట్టు శ్రీనివాస్ పేరుపై పట్టా పాస్‌బుక్‌లు, భూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. శ్రీనివాస్ విదేశాల్లో ఉండటంతో భట్టు హరికి స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.గతంలో బోరు, ఫెన్సింగ్ ధ్వంసం వంటి ఘటనలు జరిగాయని, దీనిపై పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఇటీవల 40–50 మంది భూమిలోకి ప్రవేశించి పత్తి పంటను ట్రాక్టర్‌తో దున్ని నాశనం చేయడంతో పాటు పామాయిల్ మొక్కలు నాటినట్లు ఆరోపించారు. ప్రశ్నించి నందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.భూక్యా సీతారాం నాయక్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవ హక్కుదారులను నిర్ధారించాలని, పంట నష్టం, అక్రమ ప్రవేశం, బెదిరింపులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత రైతుకు పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు సాగు జలాలు ఇవ్వాలి

### వెంగళరావు ప్రాజెక్టు ఆయకట్టును పెంచాలి

### వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి

### పెండింగ్ పోడు పట్టాలు అందించండి .

### . సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష

**చంద్రుగొం డ ప్రభాతవార్త**

జిల్లా గోదావరి జలాలను వేరే ప్రాంతాలకు తరలించే ముందు స్థానికంగా ఉన్న భూములకు సాగునీరం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం మండలానికి చేరుకుంది. స్థానిక ప్రధాన సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అపారమైన సహజ వనరులను ప్రభుత్వం కారు చౌకగా దోచుకుపోతోందని మండిపడ్డారు ప్రధానంగా గోదావరి జలాలను స్థానిక భూములకు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న వెంగళరావు ప్రాజెక్టు మరమతుల పూర్తి చేసి మూడు వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని చెప్పారు. దశాబ్దాల క్రితం వలస వచ్చిన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా పాలకులు అడ్డుపడటం సిగ్గుచేటని రాజ్యాంగం కల్పించిన హక్కులను వాళ్ళకి వర్తింపచేస్తూ వాళ్ల పిల్లల భవిష్యత్తు కోసం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూముల వ్యవహారంలో అటవీ అధికారి శ్రీనివాసరావు మృతి బాధాకరమే అని, సిపిఐ గా శ్రీనివాసరావు మరణ వ్యవహారాన్ని తాము ఖండించామని తెలిపారు. కానీ దానిని బూచిగా చూపించి పోడుదారులపై దౌర్జన్యాలు దాడులు చేయటం సరికాదని ఇప్పటికైనా జిల్లాలో మిగులు పోడుదారులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాకి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని కార్పోరేట్ శక్తులకు ఊడిగం




చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతోందని అన్నారు తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, డి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమాలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దసురు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, ఖీరీ ఫహీం, గార్లపాటి రామనాథం బోర్ర కేశవులు జడ శ్రీను రామ లక్ష్మయ్య ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్ తదితరులు పాల్గొన్నారు

## శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ప్రత్యేక తనిఖీలు

### మణుగూరు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

మణుగూరు పట్టణంలోని శివలింగాపురం ప్రాంతంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను విస్తృతంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా నివాస గృహాల్లో అడుగడుగునా తనిఖీలు చేపట్టడంతో పాటు వాహన సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మణుగూరు డీఎస్పీ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ లక్ష్యంగానే ఈ తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. సోదాల్లో భాగంగా సరైన పత్రాలు లేని 64 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను సీజ్ చేశాం. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 5 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాం అని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల నంబర్ ప్లేట్లను పరిశీలించిన డీఎస్పీ, పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే చెల్లించాలని వాహనదారులకు సూచించారు. అనుమతి పత్రాలు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్సైలు నగేష్, రాజేష్, ఏఎస్ఐ భాస్కరరావు, హెడ్ కానిస్టేబుళ్ళు దామోదర్, బాలాజీ, మురారి, కాశి, బుచ్చిబాబు, శంకర్, ఝాన్సీ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షునిగా భూక్యా ప్రసాద్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

జూలూరుపాడు మండల గ్రామ పంచాయితీ సర్పంచుల సంఘం అధ్యక్షునిగా అన్నారుపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం సర్పంచ్ లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని









కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా భూక్య ప్రసాద్ తో పాటు ఉపాధ్యక్షురాలిగా సాయిరాంతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ సుమలత, ప్రధాన కార్యదర్శిగా అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటి సువార్త, సంయుక్త కార్యదర్సులుగా బానోత్ కృష్ణ, సంఘం లక్ష్మి కుమారి, కోశాధికారిగా గంగావత్ నవీన్, ప్రచార కార్యదర్శిగా భూక్య చంద్రబాబు, గౌరవ సలహాదారులుగా చింతా జగన్నాధం, లాకావత్ రెడ్డి, 10 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్ లకు ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు వచ్చినా వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలతో అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలు



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు11:**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఐటిఐ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఫిట్టర్ మొదటి సంవత్సరం విద్యార్థులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ (564), షేక్ ఆజాం బాబా (552), ఎలక్ట్రిషన్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు కే.గోపీచంద్ (557), పిరినాకి జస్వంత్ (549), పి.సింధు (532)లను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అవగాహన చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐటిఐ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓ.సారంగపాణి, ఏటీవోలు జీవి.కృష్ణారావు, మయా శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, నాయకులు మాధవరావు, పాల్వంచ రాములు, గాండ్ల సురేష్, గోరంట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన ఉన్నత విద్యాశాఖ జేడీ



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు11:**

మణుగూరులో ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. ఉన్నత విద్యాశాఖ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. కమిషనర్ చొరవతో కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న భవనాలను, వసతులను పరిశీలించిన జేడీ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ నిధులు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. కళాశాలల యజమాన్యాలు ఫీజుల నెపంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసీలు ఆపివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సర్టిఫికెట్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ వసూళ్లకు పాల్పడే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ నాయకులు జి.సాయి చరణ్, డి.ప్రేమ్ చరణ్, లక్ష్మీ నరసింహ, మనోజ్, సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:**

పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, మణుగూరు మండలాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామాల వారీగా మౌలిక సదుపాయాలు, తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంత రం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమస్యలను తన దృష్టికి తీసు కొస్తే అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 11:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, సామాజిక అవగాహన పెంపొందించుకుంటూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరులోని జడ్పీహెచ్ఎస్ కోఎడ్యుకేషన్ పాఠశాలలో ఉదయం విద్యార్థులతో కలిసి ఆయన ప్రార్థన గీతంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సామాజిక అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ శాఖలైన ఎంఆర్ఓ, ఎంపీడీవో, పోలీస్, ఫైర్, వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీల విధులు, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ లోను యూరియా పేరుతో దోపిడి

### బస్తాకు రూ. 30 అదనంగా వసూలు

**కట్టంగూర్,ఆగస్టు 11, ప్రభాతవార్త**

రైతుకు సహకారం అందించేందుకు ఏర్పాటైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లోనూ రైతులు దోపిడీకి గురవుతున్నారు. కట్టంగూర్ ప్రాథమిక సహకార సంఘంలో ఎరువుల బస్తాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ దోచుకుంటున్నారు. ట్రాన్స్పోర్ట్ పేరుతో బస్తాకు రూ. 30 అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువునా ముంచు తున్నారు. వ్యవసాయ పరపతి సంఘానికి 888 బస్తాల యూరియాను సరఫరా చేశారు. రూ. 266 లకు బస్తా చొప్పున విక్రయించాల్సి ఉండగా ట్రాన్స్పోర్ట్, హమాలీ చార్జీల పేరుతో రూ. 30 అదనంగా వసూలు చేస్తున్నారు.

# ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాల మంజూరు చేయించండి

.ఇల్లందు అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ప్రోగ్రెసివ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, వర్కర్స్, యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో మంగళవారం, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కి హాస్పటల్ సూపరిండెంట్ చంద్రశేఖర్, కి, వినతిపత్రంఅందజేశారు. అనంతరం టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి పాల్గొని వారికి వివరిస్తూ 30 మందికార్మికులకు జూన్ జూలై 2 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 11 మందికి జీతాలు ప్రభుత్వం ఇవ్వడం ఏమిటి అని ఎమ్మెల్యే దృష్టికితీసుకువచ్చారు. ఈవిషయాన్ని సంబంధిత



మంత్రి తో, అధికారులతో మాట్లాడి 30 మంది కార్మికులకు జీతాలు వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాకూబ్ షా వలి, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఈ ఇచ్చే అరకొర జీతాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలవడం లేదనిఆవేదనవ్యక్తంచేశారు. పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న ఫస్ట్ తారీకు జీతాలు కాంట్రాక్టు కార్మికులకు ఇస్తానన్న ముఖ్యమంత్రి



ఇవ్వడం లేదని ఈ కార్మికులకు కూడా మొదటి తారీకునాడుజీతాలుఅందేవిధంగాప్రభుత్వందృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, కృష్ణవేణి, నిషార్, సుజాత, దేవేందర్, కవిత, లక్ష్మి, సుజాత, ప్రమీల, లలిత, రోహిత్, సురేష్, శ్రీనాథ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడనా ప్రభుత్వ పాఠశాలలు

## సమయపాలన పాటించిన ఉపాధ్యాయులు భ్రష్టు పట్టిన విద్య వ్యవస్థ



ఆళ్లపల్లి 11ఆగష్టు ప్రభాతవార్త:

సర్కార్ బడులకు సమయపాలన లేకుండా పోతుంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమానంగా ప్రైమరీ పాఠశాలలకు సమయాన్ని పొడిగించిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యావ్యవస్థ నిర్లక్ష్యం నీడన ప్రభుత్వ పాఠశాలలు మారినాయని గౌర వపదమైన ఉపాధ్యాయ వృత్తులో ఉండి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే సమయపాలన పాటించకపోవడం విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో విద్యాలయాలు ఉపాధ్యాయుల పై మీడియా పత్రికలలో వచ్చిన జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుందని ప్రజలలో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలో మంగళవారం వెంకటాపురం పాఠశాల 3.35 నిమిషాలకే పాఠశాలలకు తాళాలు వేసి ఉపాధ్యాయులు వెళ్లిపోయారు. గ్రామాలలో ప్రజలు తమ పిల్లల్ని ఉపాధ్యాయులను నమ్మి పాఠశాలలు పంపిస్తే విద్యార్థులు సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో ఉంటారని నమ్మకంతో పనుల నిమిత్తం వెళ్తూ ఉంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలు సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు ముందుగానే పాఠశాలకు తాళాలు వేసి వెళ్లడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లకుండా ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటారని



తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ ఎలా బ్రష్టు పట్టకుండా ఉపాధ్యాయులు విధులకు గైరాజు కాకుండా ఎఫ్ ఆర్ ఎస్ ను ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులు కొందరు కొన్ని పాఠశాలల సంబంధించిన గ్రామాలలో సిగ్నల్ నెట్వర్క్ లేకపోవడంతో ఒక వరంలాగ బావించి సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు లేటుగా రావడం సమయం ముగించకుండానే విద్యార్థులను పంపించి పాఠశాలలు తాళాలు వేసి వెళ్ళిపోతున్నారు. ఇంతవరకు మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవని మండలంలో విద్యార్థుల విద్యా వ్యవస్థ ఎలా ఉంటుందో జిల్లా అధికారులు పరిశీలించాలని తక్షణమే జిల్లా విద్యాశాఖ స్పందించి మండలంలోని ఉన్న పాఠశాల పరిస్థితిని ఉపాధ్యాయుల సమపాలన పాఠశాలలో విద్యార్థుల విద్యపై తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ ని వివరణ అడగగా ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 4.15 నిమిషాల సమయం వరకు ఉండాలని ప్రైమరీ పాఠశాలకు నాలుగు గంటల వరకు పాఠశాలలు ఉంటాయని తెలియజేస్తుండగా శరవాణి సిగ్నల్ కట్ కావడంతో అందుబాటులోకి రాలేదు

# డివిజనల్ ఇంజనీర్‌గా జె. భద్రు పవార్ బాధ్యతల స్వీకరణ.

పాల్వంచ, ఆగస్టు 11, ప్రభాత వార్త:



తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పాల్వంచ డివిజన్‌లో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)గా జె. భద్రు పవార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు ఖమ్మంలో డివిజనల్ ఇంజనీర్ (ఎంఆర్టీ)గా విధులు నిర్వహిస్తూ బదిలీపై పాల్వంచకు వచ్చారు. ఇదిలా ఉండగా, ఇప్పటివరకు పాల్వంచలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)గా పనిచేసిన నందయ్య భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్)గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నూతన డివిజనల్ ఇంజనీర్ జె. భద్రు పవార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 20 ఏళ్ల సేవకు కన్నీటి వీడ్కోలు..

## యాదాద్రి వైటీపీఎస్‌కు బదిలీ అయిన సేఫ్టీ ఏడీఈ నాగయ్య.

పాల్వంచ, ఆగస్టు 11, ప్రభాత వార్త:



పాల్వంచ కేటీపీఎస్‌లో రెండు దశాబ్దాల పాటు సేవలందించిన సేఫ్టీ విభాగం ఏడీఈ శనగ నాగయ్య యాదాద్రి వైటీపీఎస్‌కు బదిలీ కావడంతో కేటీపీఎస్ సేఫ్టీ డివిజన్, ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆయనకు భావోద్వేగ వీడ్కోలు పలికారు. ఇన్నేళ్లుగా కలిసి పనిచేసిన సహచరులు తమ ఆత్మీయ అధికారిని వీడ్కోలు చెప్పే సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. శనగ నాగయ్య తన ఉద్యోగ ప్రస్థానాన్ని అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా ప్రారంభించి, డీఈగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం ఏడీఈగా సేవలందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, బాధ్యతాయుతమైన పనితీరుతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, లంచాలకు దూరంగా ఉంటూ తన విధులను సమర్థంగా నిర్వర్తించారని సహచరులు కొనియాడారు. సేఫ్టీ డివిజన్‌లో చిన్న ఉద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు అందరితోనూ ఆత్మీయంగా మెలుగుతూ, మహిళా ఉద్యోగులను “అమ్మ“, పురుష ఉద్యోగులను “చిన్నా“ అంటూ పలకరించే ఆయన తీరు అందరి అభిమానాన్ని చూరగొంది.

అవసరమైనప్పుడు సలహాలు ఇస్తూ, కష్టసమయంలో అండగా నిలుస్తూ కుటుంబ పెద్దలా వ్యవహరించేవారని ఉద్యోగులు గుర్తుచేసుకున్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బందితోనూ ఆయనకు సన్నిహిత అనుబంధం ఉండేది. భద్రతా చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారితో సమన్వయంతో పనిచేసిన నాగయ్య బదిలీ సందర్భంగా ఫైర్ స్టేషన్ సిబ్బంది కూడా భావోద్వేగానికి గురయ్యారు. “సార్ మా అధికారి మాత్రమే కాదు..మా కుటుంబ సభ్యుడిలా ఉండేవారు“ అని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనగ నాగయ్య మాట్లాడుతూ, పాల్వంచ కేటీపీఎస్‌లో 20 ఏళ్లపాటు పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభవమని తెలిపారు. ఇక్కడ ఏర్పడిన ఆత్మీయ అనుబంధాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని,




# ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ నూతన కమిటీ



ఇల్లందు అర్బన్, ఆగస్టు 11, ప్రభాత వార్త:

ప్రభుత్వ విద్యారంగ సంక్షోభం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, విద్య పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడనాడాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గంగాధర్ గణేష్ అన్నారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగ సమస్యలు విద్యార్థుల భవిష్యత్తు అనే అంశంపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆయుష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గంగాధర్ గణేష్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. విద్య ప్రతి పౌరుడి హక్కు అని, దేశ అభివృద్ధి, సామాజిక ప్రగతికి నాణ్యమైన విద్య ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, పెరుగుతున్న ఫీజులు, ప్రైవేటు విద్యాసంస్థలపై నియంత్రణ లోపం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వంటి సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీఎస్‌యూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వెనిషిక, ఉపాధ్యక్షురాలిగా మినీ, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనరసింహ, సహాయ కార్యదర్శిగా సికిందర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా అక్షయ, సిద్ధు, రాజేష్, స్రవంతి, రఫీ, సౌందర్య తదితరులు ఎన్నికయ్యారు.

# బీపీడీపీ ప్రణాళికపై అధికారులతో సమీక్ష

పాల్వంచ, ఆగస్టు 11: ,ప్రభాత వార్త




:పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బ్లాక్ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్ (బీపీడీపీ) రూపకల్పనపై మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన నిధులు, అవసరమైన అభివృద్ధి పనులు, ప్రాధాన్యతా అంశాలపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి బీపీడీపీ ప్రణాళికలో చేర్చాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, గ్రామీణ రహదారులు తదితర పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు అవసరమైన నిధులు, చేపట్టాల్సిన పనుల వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి ప్రణాళికలో పొందుపరచాలని సూచించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన ప్రాధాన్యతా అభివృద్ధి పనుల వివరాలను, వాటికి అవసరమైన నిధుల అంచనాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన ఎమ్మెల్యే మన బడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

**ఏకలవ్య స్కూల్ సందర్శన**

**విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే**

**విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం**

దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:





మండలంలోని గండుగులపల్లిలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం 'నేను సైతం చేయూత విద్యా అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విద్యాయాత్ర మన ఎమ్మెల్యే మన బడి అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం చీకటిమయం అవుతుందని హెచ్చరిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలు, చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని, విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే తరగతి గదులు, హాస్టల్, తాగునీరు ఇతర మౌలిక వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు రంతరం నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా టిఫిన్ చేస్తూ వారి సమస్యలు, చదువు విశేషాలను అడిగి తెలుసుకు న్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇదప్పు,



దమ్మపేట మండలం ట్రైనింగ్ కలెక్టర్ మురళి, ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతి రావు, సిఐ నాగరాజు, ఎసై రాజేష్, కాక రమేష్ పాల్గొన్నారు.




## నేడు పేటలో సిపిఐ ప్రజా చైతన్య యాత్రల ముగింపు సభ

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో నేడు అనగా బుధవారం సిపిఐ ప్రజా చైతన్యయ్య యాత్రల ముగింపు సభ నిర్వహించనున్నట్లు మండల సమితి ఓ ప్రకటలో తెలిపింది. ఆగస్టు 6న ప్రారంభమైన చైతన్యయాత్ర 12తో ముగుస్తుందని ఈ క్రమంలో సాయంత్రం పేటలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు రాష్ట్ర నాయకులు కూనంనేని సాంబశివరావు, షాబీర్‌పాషా, భాగం హేమంతరావు తదితరులు హాజరౌతారని కావున ప్రజా సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పోలీస్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పడిన నూతన కార్యవర్గం మంగళవారం పోలీస్ కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షి స్తున్నామన్నారు. బి. హేమనాథ్ అధ్యక్షుడు, కె. జగదీష్ ఉపాధ్యక్షుడు, వి. సురేష్ ఉపాధ్యక్షుడు, బి. వీరభద్రం కార్యదర్శి కె. సుధాకర్ సంయుక్త కార్యదర్శి, బి. అప్పారావు నిర్వహణ కార్యదర్శి, టి. నరసింహారావు కోశాధికారి, **ఈసీ సభ్యులు** :వై. వెంకటేశ్వర్లు వి. హరికృష్ణ కె. సురేష్ టి. జమలయ్య ఎన్. ఎడుకొండలు టి. రేణుక కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

## యోగ సాధనతోనే మానసిక ప్రశాంతత

**విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల...**

**గిరిజన ఆశ్రమ పాఠశాలలో 'యోగవికాస్'**

**ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ...**

మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విద్యార్థులకు చిన్నతనం నుంచే యోగ సాధన అలవాటు చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థిరత్వం, జ్ఞాపకశక్తి మెరుగుపడతాయని యోగవికాస్ ఎన్జీవో ఆర్గనైజర్ వావిలాల కిష్టయ్య పేర్కొన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో యోగవికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతులను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల్లో యోగాను ఒక పాఠ్యాంశంగా చేర్చేందుకు ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు యోగాలో నైపుణ్యం సాధించడం ద్వారా క్రీడా కోటా కింద ఉద్యోగ అవకాశాలు పొందడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించవచ్చని సూచించారు. కార్యక్రమంలో యోగవికాస్ కోఆర్డినేటర్ వావిల్ల రవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల విద్యుత్ వైర్లు తగిలి మూగ జీవాలు మృతి

**రైల్వే ప్రమాదంలో మృతి**

**చెందినట్లు వేటగాళ్లు చిత్రీకరణ**

**ఆరుగురు అనుమానితులపై**

**స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు**

**ఫారెస్ట్ కార్యాలయానికి**

**కూత వేటి దూరములో ఘటన**



చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండలంలో వన్యప్రాణుల వేటగాళ్లు విజృంభిస్తున్నారు. నిన్న మొన్నటివరకు అడవులలో వేటగాళ్లు జంతువుల వేట కోసం విద్యుత్ వైర్లు అమర్చి వేటాడుతూ అడవి జంతువుల మాంసాన్ని సంతలో అమ్మినట్లుగా యదేచ్ఛగా మండలంలో అమ్ముతున్నట్లు ఆరోపణలు వినబడుచున్నాయి అందులోనే భాగంగానే చంద్రుగొండ మండల కేంద్రం ఫారెస్ట్ కార్యాలయానికి కూత వేటు దూరములో ఉన్న అయ్యన్నపాలెం గ్రామానికి ఆనుకొని ఉన్న ఓ మామిడి తోటలో అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి లక్షలు విలువచేసే రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోనికి వెళితే....దామరచర్ల గ్రామానికి చెందిన యత్తపు రామారావు (పాల) రామారావుఅనే రైతు గత 15 సంవత్సరాల నుండి అయ్యన్నపాలెం లో ఉన్న మామిడి తోటలో డైరీ ఫామ్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. పోయిన గురువారం అదే మామిడి తోటలో సాయంత్రం రెండు గేదెలు మేతకు వెళ్లి తిరిగి రాకపోవడంతో రామారావు చుట్టుప్రక్కల మరియు కుంట లలో వెతికిన కనిపించ పోవడంతో ఆ రోజు నుండి సోమవారం వరకు వెతుకుతుండగా తన డైరీ ఫామ్ కు ఆనుకుని ఉన్న బుసా శ్రీనివాసరావు మామిడి తోటలో దుర్వాసన రావడంతో రామారావు వెళ్లి పరిశీలించగా విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేద ఒకటి కనిపించింది మృతి చెందిన గేద రామారావుది అనే నిర్ధారించుకున్న రామారావు మరో గేద కోసం వెతకగా రైలు ప్రమాదంలో గుర్తించినట్లుగా దగ్గర్లోనే ఉన్న రైల్వే ట్రాక్ పై పడేసినట్లు గుర్తించారు. దీంతో గ్రామంలోని అడవి జంతువులువేటాడుతున్న అనుమానితులకు కొందరికి ఫోన్ చేసి అడిగిన మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లు తెలపడంతో సోమవారం రాత్రి ఆరుగురు అనుమానితుల పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రామారావు తెలిపారు.మంగళవారం ఉదయాన్నే గ్రామంలో అనుమానితులపై ఫిర్యాదు చేసినట్లు గ్రామంలో గుప్పుమన్నది దీంతో ఫిర్యాదుల లో తమ పేర్లు ఉన్నట్లు తెలుసుకున్న కొందరు నేరుగా రామారావుకి ఫోన్ చేసి మాకు ఆ ఘటనకి ఎలాంటి సంబంధం లేదు దయచేసి మా పేర్లను తొలగించాలని వేడుకున్నట్లు సమాచారం.మరి కొందరైతే అదే గ్రామంలోని కొందరు నాయకులతో రాజీ కుదిరిచ్చే అందుకు రాయబారాలు చేస్తున్నట్లు తెలుస్తుంది పోలీసులకు ఫిర్యాదు చేసి 48 గంటలవుతున్న ఎలాంటి స్పందన లేకపోవడంతో పాటు మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచినట్లు సమాచారం

**ఈ ఘటనపై ప్రభాతవార్త పసిగట్టి పోలీసుల వివరణ కోరగా.....** హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ మాట్లాడుతూ రామారావు అనే వ్యక్తి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి తన రెండు గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందాయని ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే అన్నారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించాము కాకపోతే ఘటనపై పూర్తి వివరాలు తెలియాలంటే అంత హైమద్ చేతులో ఉంది అంటూ తెలిపారు .హైమద్ నీ మరో హెడ్ కానిస్టేబుల్ ని అడగగా పిటిషన్ వచ్చిన మాట వస్తావని కొందరు అనుమానితుల్ని పిలిపించి విచారించినట్లు తెలిపారు మరికొందరుని విచారించవలసి ఉందని తెలిపారు.

# పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని పంచాయతీ

**కారేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఏజెన్సీ గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆయా పంచాయతీల స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.. డ్రై డే కార్యక్రమం నిర్వహించాల్సిన పంచాయతీల్లో నిర్లక్ష్యంగా పనులు నిర్వహించడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న వైనం ఇది సింగరేణి మండలం బాజు మల్లయ్య గూడెం గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపోతే రహదారుల పశువులు మేకలు కట్టేస్తున్న పంచాయతీ మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తూ పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.



రహదారి ప్రక్కనే వరద నీరు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయి. చిన్న వర్షం ముసురు అలుముకున్న రహదారులు బురదమయం కావడం పరిపాటయింది. ప్రధానంగా ఈ గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం తో ప్రధాన రహదారి మార్గాలపైనే వరద నీరు నిలిచిపోతుంది. గత రెండు మూడు రోజులుగా వర్షం పడుతున్న క్రమంలో రహదారులు అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా



గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ దోమల దోమల నివారణ మందులు స్ప్రే చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ ను వివరణ అడగ్గా ఈరోజు వీలుపడలేదు బుధవారం బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తామని తెలిపారు.

# పేదలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**వైరా టౌన్ ఆగస్టు 11 (ప్రభాతవార్త)**

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిరుపేద లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు



సౌకర్యం, ఉచిత విద్యుత్తు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సబ్సిడీపై యంత్ర పరికరాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాములు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పమ్మి అశోక్, దొడ్డ పుల్లయ్య, గుమ్మా రోశయ్య, మచ్చ బుజ్జి గ్రామ సర్పంచులు వార్డ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడం మించిన భాగ్యం లేదు :డాక్టర్ మురళీకృష్ణ

## రానున్న రోజుల్లో జిల్లాల్లో లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఏర్పాటు

**వైరా టౌన్ ఆగస్టు 11 (ప్రభాతవార్త)**

నిరుపేద ప్రజలకు సేవ చేయడం మించిన భాగ్యం వేరే లేదని ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరా లోని పాత బస్టాండ్ సెంటర్లో మహిళలయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని ఆధ్వర్యంలో లయన్ సెక్రెటరీ సుగ్గల మాధవి విజయ్ దంపతుల కుమార్తెలిఖిత పుట్టినరోజు పురస్కరించుకొని. మంగళవారం వందమందికి పైగా అల్పాహారాన్ని ఆయన పాల్గొని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దారిద్యానికి దిగువున ఎంతో మంది జీవిస్తున్నారని కనీసం వారికోసం ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో జిల్లాలో లయన్స్ క్లబ్ ట్రస్ట్ ను ఏర్పాటు



చేసి క్లబ్బులో ఉన్న సీనియర్ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రమాద భీమా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మహిళ లయన్స్ క్లబ్ సేవనందించడంలో ముందు కూడా చురుకైన పాత్ర వహించాలని ఆయన సూచించారు. ఈరోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అవని మహిళా సభ్యులను అభినందించారు. కుమారి లికితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా జీఈటీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావ్, రీజియన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, రీజన్ సెక్రెటరీ వైబుచ్చిరామరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ అవని అధ్యక్షురాలు గద్దెనీరజ, సెక్రటరీ సుగ్గల మాధవి, కోశాధికారి కొదుమూరి భాగ్యలక్ష్మి, లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు కొల్లా రాంబాబు, సెక్రెటరీ కొదుమూరు రవి, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉయ్యూరు రామకృష్ణ, లయన్స్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని దుర్గాప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, నాళ్ళ నాగేశ్వరరావు, అవని మహిళా సభ్యులు నాగమల్లేశ్వరి, సునీత శేషు, రజిని విజయలక్ష్మి శ్రీవాణి విజయ రాణి శ్రావణి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**తల్లాడ ఆగస్టు 11 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై జన్మద్నిన పురస్కరించుకొని మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు అదేవిధంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తల్లాడలో కేక్ కట్ చేసిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక నాయకులు తో పాటు తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంఈఓ ఎన్




దామోదర్ ప్రసాద్ చేత నోట్ పుస్తకాలు పంపిణీ చేయించగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అన్నారుగూడెం మల్లారం బిల్లుపాడు పాఠశాలల్లో కూడా పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు దుండేటి వీరారెడ్డి జిల్లా కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు జక్కంపూడి కిషోర్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి రాయల రాము వెదురు కృష్ణారెడ్డి తుమ్మలపల్లి రమేషసర్పంచులు డి నరసింహారావు మర్స కట్ల ఇందిరా ఎర్రి నరసింహారావు మూకర ప్రసాద్ గణేష్ రవి తాళ్ల జోసెఫ్ అన్నం కోటిరెడ్డి పోతురాజు కోటయ్య తదితరులు పాల్గొన్నారు




# జర్పల రవీందర్ కు ఉత్తమ అవార్డు



**కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జోగ్గూ డెం గ్రామానికి చెందిన జర్పల రవీందర్ నాయక్ కు ఉత్తమ అవార్డును జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ప్రదానం చేశారు. చైల్డ్ వెల్ఫేర్ అసో సియేషన్ తరపున బెస్ట్ ఎం ప్లాయ్ అవార్డు ను సిపి చేతుల మీదుగా అందుకో వడం జరిగింది. రవీందర్ ఆపరేషన్ ముస్కాన్12 లో భాగంగా125 మందిని బాల కార్మికుల వ్యవస్థ నుండి ఏఐడి ఎన్జీవో సంస్థ ద్వారా కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ గా పనిచేస్తూ ఖమ్మం జిల్లాలో చిన్న పిల్లలను విముక్తులను చేసి చైతన్యపరిచారు. అతని కృషి, పట్టుదలను గుర్తించి ఉత్తమ అవార్డును అంద జేశారు. రవీందర్ నాయక్ కు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డును ప్రదానం చేయడం పట్ల గ్రామస్తులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్లు, ఏఐడి ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# గిన్నిస్ బుక్ లో విజేతగా తల్లాడ వాసి రమాదేవి

**తల్లాడ ఆగస్టు 11 ప్రభాతవార్త**



హర్ ఘర్ తిరంగా లాంగెస్ట్ చైన్ ఆఫ్ బంటింగ్ ప్రాజెక్ట్ గిన్నిస్ బుక్ లో తల్లాడవాసి ఓరుగంటి రమాదేవి విజేతగా నిలిచారు విశాఖపట్నంలో మహిళ మన వికాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 40 వేలకు పైగా జాతీయ జెండాలు వుల్వాడి చేతితో తయారుచేసి ప్రదర్శనలో అగ్ర భాగాన నిలవడంతో రమాదేవి గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకున్నారు రమాదేవి ఖమ్మంలోని ప్రైవేట్ పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేస్తున్నారు

# పోలీస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా నరసింహారావు

**తల్లాడ ప్రభాత వార్త**



జిల్లా పోలీస్ అసోసియేషన్ కోశాధి కారిగా నారాయణపురం కు చెందిన తడికమళ్ళ నరసిం హారావు ఎన్నిక య్యారు రఘునాథ్ పాలెం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు కోశాధికారిగా బరిలో నిలవగా విజయం సాధించిన పట్ల పలువురు నరసింహారావును అభినందించగా మంగళవారం సిపి సునీల్ లకు కూడా నరసరావుకు అభినందనలు తెలిపారు



# మున్సిపల్ కార్మికులకు సరుకులు పంపిణీ చేసిన డాక్టర్ మట్ట ,చైర్పర్సన్

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ వీధుల్లోని మున్సిపల్ కార్మికులునిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ వారు పడుతున్న కష్టానికి వెలకట్టలేనిదని మున్సిపల్ పాలకవర్గం కార్మికులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్పాషాలు నిత్యవసర సరుకులు కార్మికులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్



కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమే కాకుండా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్మికులకు స్వయంగా భోజనం వడ్డించి కార్మికులతో కలిసి అధికారులు, కౌన్సిలర్స్, అనధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి సామూహికంగా భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, మట్ట దేవజ్యోతి, విరివాడఅపర్ణనాగభూషణం, దూదిపాల రాంబాబు, బండారు శరత్, పలువురు కౌన్సిలర్ , కో ఆప్షన్ మెంబర్ ఫయాజ్ అలీ, పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లికాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యుఐ ,నాయకులు,మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు...



# స్వచ్ఛమైన తాగునీటికి భరోసా

**రూ.80 వేలతో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు**

**సీడీప కు కృతజ్ఞతలు తెలిపిన లంకాసాగర్ గ్రామస్తులు**

పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ (సీడీప) సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ రూ.80 వేల వ్యయంతో ఉచిత మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేసింది. సీడీప కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్



కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గ్రామ సర్పంచ్ మందడపు లీలావతి, రెవ. ఎనోష్ కుమార్ లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందడపు లీలావతి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు సీడీప సంస్థ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రెవ. ఎనోష్ కుమార్ స్పందించి మానవతా దృక్పథంతో ఉచితంగా మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సీడీప సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రెవ. ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమన్నారు. సమాజ సేవను ప్రధాన లక్ష్యంగా సీడీప సంస్థ పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంస్థ ముందుకు సాగుతోందన్నారు. గ్రామంలో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ తాగునీటి సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపిన సీడీప సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సీడీప సంస్థను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తేళ్ల ఆనందరావు, వార్డు సభ్యులు ధర్మసోత్ రాంబాబు, జొన్నలగడ్డ బేబీ, కండె కాంతారావు, అజ్మీర శ్రీనివాసరావు, మాలావత్ ప్రేమ్ కుమార్, మూడు గోపి, పులపాక రవి, శనగోని సోమమ్మ, మూడు రమేష్, జొన్నలగడ్డ సునీత, మూడు రాణి, బాదావత్ నాగేశ్వరరావు, మూడు నరసింహ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

కల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ల జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కొరకు ఒక ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ఆర్థిక సహకారంతో కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి వీలుగా 250 స్టీల్ ప్లేట్లు, మరియు గ్లాసులను కాలేజీలో పంపిణీ చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివే పేద విద్యార్థులకు భోజన వసతి సౌకర్యంగా ఉండేందుకు ఈ విరాళం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు భూక్య రాంబాయి , ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్, ఉపాధ్యాయులు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ కు ఫ్యాన్లు, ఏ టు జెడ్ టీఎల్ఎం వితరణ

కల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కోరిక మేరకు కల్లూరు ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ అయినా మెహరాజ్ మహమ్మద్ షఫీ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకి పాఠాలు బోధించుటకు వీలుగాను తన సొంత ఖర్చులతో రెండు ఫ్యాన్లు మరియు ఏ టు జెడ్ టీఎల్ఎం ను హెచ్ఎం వరకా రామారావు, తన తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమక్షంలో వితరణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరు పట్టణ మరియు మండల చైర్మన్లు షేక్ ఉస్మాన్, పోట్రు అర్జున్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, కల్లూరు పురపాలక చైర్మన్ మోహన్ నాయక్ , కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్ , బీసీ సంఘం అధ్యక్షులు ఆళ్ల కుంట నరసింహారావు ,మైనార్టీ నాయకులు ఇబ్రహీం, బాజీ, బాబు హుస్సేన్, ఇమ్రాన్, తురాబల్లి, శ్రీనాథ్, భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళపాటి ప్రసాద్, పెద్దబోయిన శ్రీనివాసరావు , ధారా రంగా, పుర ప్రముఖులు పాల్గొని పిల్లలకు చాక్లెట్లు పంచి విద్యార్థులకు అత్యుత్సాహం కలగజేశారు. పాఠశాల విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి ఏకముక్తకంఠంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఏరియా హాస్పిటల్లో రోగులకు పండ్లు పాలు పంపిణీ

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త



సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సత్తుపల్లి డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ డాక్టర్ ఖాసిం ( ఎండి) డాక్టర్ల సమక్షంలో రోగులకు, బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు 5000 రూపాయలు విలువగల పండ్లు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ సాత్విక్, డాక్టర్ వసుమతి దేవి, తదితరులతో పాటు డివిజన్ కమిటీ సభ్యులు బాల నాగేశ్వరరావు, దుస్సా వెంకటేశ్వరరావు, జి విశ్వనాథం, గోలి వరప్రసాద్ రెడ్డి, సిహెచ్.నాగేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాకల గూడెం లో రక్తదాన శిబిరం

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త



రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ లైబ్రరీ చైర్పర్సన్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించి రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, ధారావత్ సునీత కృష్ణ , చిన్న శెట్టి మాధవరావు,పాకలగూడెం సీనియర్ నాయకులు మలిశెట్టి మాధవరావు, పఠాన్ మస్తాన్, బషీర్, ఎస్ కే సుభాని, పఠాన్ బాషా, పార్టీ అధ్యక్షులు, మలిశెట్టి శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిన్నంశెట్టి దేవి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తది తరులు, పాల్గొన్నారు.

## విద్యార్థినిలను కరిచిన ఎలుకలు

పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

వసతి గృహం లోని విద్యార్థిని లను ఎలుకలు కరిచి గాయపరిచిన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహంలో ఐదుగురు విద్యార్థినిలను ఎలుకలు కరిచి గాయపరిచాయి. ఈ ఘటనతో విద్యార్థిని లు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హాస్టల్ సిబ్బంది మంగళవారం బాధిత బాలికలను లంకాసాగర్ పిహెచ్సికి తరలించి చికిత్స అందించారు. ఘటనతో హాస్టల్ నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 27న శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం షూటింగ్ ప్రారంభం....



.. రాజాపేట ఆగస్టు: 11 ప్రభాతవార్త

మండలంలోని రేనికుంట సరిహద్దులో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో స్వామి మహత్యాన్ని, భక్తి–ఆధ్యాత్మికత తో పాటు ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిస్తున్న శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం సినిమా షూటింగ్ లోని పాట చిత్రీకరణ ఆగస్టు 27వ తేదీ గురువారం ఘనంగా ప్రారంభం కానుంది. భారీ తారాగణంతో ప్రత్యేకంగా రూపొందించిన పాటను చిత్రీకరించనున్నారు. ఈ పాటతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. పాట చిత్రీకరణ కోసం ప్రత్యేకంగా భారీ సెట్, ఆకట్టుకునే కొరియోగ్రఫీతో పాటు ప్రేక్షకులను అలరించేలా గ్రాండ్ విజువల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. కలియుగంలో శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం, భక్తుల విశ్వాసం, ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అంశాలను ఆసక్తికరమైన కథనంతో ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు.

భక్తి, భావోద్వేగం, వినోదం, ఉత్కంఠ వంటి అంశాల సమ్మేళనంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి పెద్ది కె. ఈశ్వర్ దర్శకత్వం ,ఉమా హర్నాథ్, లు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కథ, మాటలు, రచనకు రవీందర్ అల్వాల్ పనిచేస్తున్నారు. సంగీతాన్ని కిషన్ ఖవాడియా అందిస్తున్నారు. టైటిల్ లాంచ్. త్వరలోనే సినిమా ఆడియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. చిత్ర పరిశ్రమ లోనూ, భక్తుల్లోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. భక్తి, మహత్యం, వినోదం కలగలిపిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందిస్తుం దని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సినిమా ద్వారా ఈ సినిమా ద్వారా బ్లడ్స్ అండ్ బ్లూమ్ స్కూల్ శశి భూ షణ్ లు, సినిమా ద్వారా మాస్టర్ అకుల్, పరిచయం కాబోతున్నారని తెలిపారు. కార్యక్రమం లో దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఎల్లారెడ్డి బద్రీనాథ్ నాగిరెడ్డి రాఘవేందర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయ అర్చకులు గోత్రనా మార్చనలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

## బోర్లు ఎండి పోతున్నాయి ...పెట్టుబడులు మీద పడ్డాయి..

రాజాపేట, ఆగష్టు 11 ప్రభాతవార్త

లెనినో ప్రభావం రైతు నెత్తిన పిడిగు నెట్టింది. రాజాపేట మండల వ్యాప్తంగా మోతాదు వర్షపాతం నమోదు కావడంతో చెరువుల్లో చుక్క నీరు వచ్చి చేరలేదు. మండలంలో 10 చెరువులు, 36 కుంటలు ఉన్నాయి. రాజాపేట, సింగారం, జాల, కురారం, పాముకుంట, మల్లగూడెం, నమిల, దూదివెంకటాపురం, బొందుగుల, చల్లూరు, సోమారం చెరువుల్లో చుక్కనీరు వచ్చి చేరకపోవడంతో చెరువు ఆయకట్టు వరి సాగుకు నోచుకోలేదు. చెరువులు నిండితే వరి సాగు చేద్దామనుకున్న రైతులకు బోర్లు ఎండిపోతుండడంతో నిరాశే మిగిలింది. ఎలాంటి జల వనరులు లేని ఈ ప్రాంతంపై వరుణుడు కరుణ చూపాలని రైతులు వేడుకుంటున్నారు. దశాబ్దాలుగా రైతులు చెరువుల నింపాలని ఏదో రకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్న ప్రభుత్వాలు కరుణించకపోవడంతో వారి ఆశలు గల్లంతవుతున్నాయి. నీటి లభ్యతను బట్టి పంటలు...నీటి లభ్యతను బట్టి పంటలు వేయాలని ప్రభుత్వం,వ్యవసాయ అధికారులు సూచిస్తున్నప్పటికీ రైతులు ఆసక్తి చూపడం లేదు. పత్తి, మొక్కజొన్న, కంది ఇతర ప్రాంతాలకు కోతుల బెడద అడవి పందుల బెడదతో రైతులు ఆ వైపు మొగ్గు చూపడం లేదు. దీంతో తక్కువ మోతాదులోనైనా సరే వరి పంటనే వేయాలని ఆసక్తితో ఉన్నారు. బోర్లలో నీరు తక్కువ వస్తుండడంతో రైతుకు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారినది. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేసినట్లు రైతులు తెలుపుతున్నారు. రెడ్డి చెరువు నిండితేనే రాజపేటకు మహర్దత పాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి ఎనిమిది కిలోమీటర్లు కాలువ ద్వారా సింగారం పైన ఉన్న రెడ్డి చెరువు జాల, కుర్రారం చెరువులు నిండుతాయని రాజపేటలో గొలుసు కట్టు చెరువుల నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు సమృద్ధిగా చేరి మహర్దశ ఏర్పడుతుందన్నారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి రాజాపేట గొలుసుకట్టు చెరువులకు నీరు చేరేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "తపాస్‌పల్లి నీటితో రాజాపేట చెరువులు నింపాలి.. గొలుసుకట్టు వ్యవస్థను పునరుద్ధరించాలి" అని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 28వ వార్డులో సీపీఐకి షాక్..!

### మంత్రి పొంగులేటి సమక్షంలో అక్కినేపల్లి కాంగ్రెస్‌లో చేరిక.. మరికొంతమంది కాంగ్రెస్‌లోకి!



ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో సీపీఐకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అక్కినేపల్లి దేవయ్యాచారి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ విజయానికి దేవయ్యాచారి కీలకంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం సీపీఐకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా దేవయ్యాచారి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నాయకత్వంలోనే ప్రాంతంతో పాటు తన 28వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు 28వ వార్డులో సక్రమంగా అమలు కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేవయ్యాచారి పేర్కొన్నారు.

## ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించాలి

### పీఆర్టీయు మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు



కూసుమంచి, ఆగష్టు 11 (ప్రభాతవార్త ) :

పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నూతన పీఆర్సీని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతోందని పిఆర్టియు కూసుమంచి మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన పీఆర్టీయు మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించి సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేసి, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ నెల 17న ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాకు మండలంలోని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యతను ప్రదర్శించి, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ఎం. సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వి. రమణ, ఉపాధ్యక్షులు సాదే వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:



పంచాయతీ ఆపరేటర్ల కు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పంచాయతీ ఆపరేటర్ల సంఘం నాయకులు బి. నవీన్ డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి ఎం. శ్రీనివాసరావు లకు పంచాయతీ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా బి. నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పంచాయతీలలో పారదర్శక సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ. వైద్య ఖర్చులు, ఇంటి అద్దెల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆపరేటర్ల సంఘం నాయకులు షేక్. అప్సర్, టి. సునీత, కె. దివ్య, టి. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను వెంటనే విడుదల చేయాలి




నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పి. డి. ఎస్. యు జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ జరిగిన. సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీని పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నదని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. విద్యార్థుల, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో పి. డి. ఎస్. యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యు నాయకులు నరసింహ, శ్రీకాంత్, మధు, సిద్దు, ప్రభు, మహేష్ బాబు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### 11 నుంచి 31 వరకు స్వీకరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి ఈ నెల 11వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి మంగళవారం తెలిపారు. అర్హులైన వారు తమ గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులతో పాటు కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 12, ఆగస్టు 2026
16 పేజీలు




# విద్యతో పాటు క్రీడల్లోనూ.. విద్యార్థులు రాణించాలి

ఆకస్మిక తనిఖీల్లో కలెక్టర్ అంకిత్ ఆదేశాలు



- తూము గేట్లను బడితలతో ఎత్తిపట్టారెందుకో
- పరికరాలను దొంగలు కోసుకుపోయారట
- మరి పోలీస్ కంప్లయింట్ ఇచ్చారా
- నష్టనివారణ చర్యలేం చేపట్టారు
- కాలువల్లో అనేక చోట్ల నాణ్యతా లోపాలు
- లైనింగ్ లేక కోతకు గురవుతున్న అంచులు
- అడుగడుగునా లోపభూయిష్ట నిర్మాణాలు

# ఇంజనీరింగ్.. పనితనమిదేనా..?

## వేలకోట్ల సీతారామా కాలువలకు "మోటు వైద్యం"

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** ఒకటా రెండా ఏకంగా ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రధాన కాలువలపై కొన్ని చోట్ల ఇంజనీర్లు అనుసరిస్తున్న "నాటు వైద్య" విధానం ఆశ్చర్యం కలిగిస్తున్నది. "స్మాల్‌స్కేల్ వియర్ అండ్ రెగ్యులేటరీ" గేట్ల ఆపరేషన్‌కి బడితెలను ఉపయోగించి, మోకులతో లేపి కట్టి మెయిన్ కెనాల్‌నుంచి వాగుల్లోకి నీటిని మళ్ళిస్తుండటం ఓ అధునాతన సాంకేతిక ఇంజనీరింగ్ విప్లవంగా చెప్పుకోవచ్చేమో. బిజి కొత్తూరు ముల్కలపల్లి మధ్యన ఈ వింత దర్శనమిస్తుంది.

కాలువల ప్రయాణ మార్గానికి అడ్డంగా ఎదురయ్యే సహజసిద్ధమైన వాగుల ఉనికిని బలోపేతం చేసేందుకు ఇలాటి పద్ధతిని అనుసరిస్తుండటం మనందరికీ తెలిసిందే. కాలువల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు ఎక్కడైతే వందల




# డీలర్లే.. మిల్లర్లు..!

- మిల్లుల్లో ధాన్యం అమ్ముకొని రేషన్ బియ్యం తో బొక్కలు పూడ్చుకోవాలని చూస్తున్న కొందరు మిల్లర్లు.?
- బినామీలతో దందా సాగిస్తున్న కేటుగాళ్ళు
- కొందరిపై దాడులు.. మరికొందరికి రాచబాటలు.
- తనిఖీ అధికారుల్లో ఎందుకో..?
- మాఫియాకు అండదండలు అందిస్తున్నది ఎవరు.?
- పదుల సంఖ్యలో కేసులు ఉన్నా పిడి యాక్ట్ నమోదు చేయరా.?

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా కేంద్రంలో రేషన్ మాఫియా దాన్ల అవతారం ఎత్తిన కొందరు అక్రమార్కులు హవా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఇప్పుడు జిల్లాలో నీరుగారిపోయింది. రేషన్ బియ్యం ఆక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులతో పాటు ప్రత్యేక విభాగాలను రంగంలోకి దింపినా అడపాదడపా వాహనాలను పట్టుకుని నామ మాత్రం కేసులు నమోదు చేసి వెంటనే విడుదల చేస్తున్నట్లు జిల్లాలో బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎలినినో తీవ్రత దృష్ట్యా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ రేషన్ ఒకేసారి డీలర్లు లబ్దిదారులకు పంపిణీ చేయడంతో ఇక వారి పంట పండింది. డీలర్లు ఇతర వ్యక్తుల నుంచి కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా జిల్లా సరిహద్దులుదాటిస్తున్నారు.

# పారిశుధ్యంపై కమిషనర్ కొరడా!

- డ్రైన్ల ప్రక్షాళనకు 10 రోజుల స్పెషల్ డ్రైవ్
- డంపింగ్ యార్డుపై సీసీ కెమెరాల నిఘా
- పనిచేయని ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు
- అవసరమైతే కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాలు
- నిర్లక్ష్యంపై షోకాజ్.. రోజూ ఏటీఆర్
- పారిశుధ్య వాహనాలపై ఇక కఠిన పర్యవేక్షణ
- నగర శుభ్రతలో అలసత్వానికి నో ఛాన్స్!



ఖమ్మం అర్బన్, ప్రభాతవార్త:
నగర పారిశుధ్య నిర్వహణపై ఖమ్మం నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. డ్రైన్లలో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించేందుకు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య గ్యాంగులతో డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. స్వీపింగ్, ఫాగింగ్, డంపింగ్ యార్డు నిర్వహణ, పారిశుధ్య వాహనాల వినియోగంపై మంగళవారం నిర్వహించిన సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2వ పేజీలో...




# ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తే ప్రజలు బుద్ధి చెబుతారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు

# సత్తుపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




- ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ 12 లక్షల విలువైన సేవాకార్యక్రమాలు
- హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర్

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

## డీలర్ లే మిల్లర్లు..!

### మొదటి పేజీ తరువాయి..

అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం ఖానాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ప్రస్తుతం రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం ఇప్పటికే తన కుటుంబ సభ్యుల పేర్లతో రెండు రేషన్ డీలర్ షాపులు నిర్వహిస్తూ చింతకాని మండలంలో ఓ రైస్ మిల్లును నిర్వహిస్తూ.. తాజాగా పాపటిపల్లి ప్రాంతంలో మరో నూతనంగా రైస్ మిల్ నిర్మాణం చేపట్టాడు. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి లబ్ధిదారులకు అందించడంతో ప్రస్తుతం భారీగా అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు తిరిగి అదే బియ్యాన్ని మిల్లర్లకు ప్రభుత్వం అందించే ధాన్యం కింద లెక్కల్లో చూపిస్తూ బురిడీ కొట్టిస్తున్నట్లు భారీగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం రూరల్ మండలం ఇదిలాపురం ప్రాంతంలో ఉన్న మిల్లులో ఇటీవల అధికారులు సోదాలు నిర్వహించగా అందులో రేషన్ బియ్యం బయటపడగా సదరు రేషన్ డీలర్ పంపించినవేనని అధికారులు అనుమానించి విచారణ చేస్తున్నట్లు సమాచారం. ముదిగొండ మండలం స్వర్ణపురం ప్రాంతంలోని ఉన్న మిల్లులోను ఇటీవల రేషన్ బియ్యం నిల్వలు బయటపడడం అధికారులు నమోదు చేయడం, ఖానాపురం ప్రాంతంలో నే ఓ బినామి ని ఏర్పరచుకున్న సదరు రేషన్ డీలర్ స్థానికంగా చిరు వ్యాపారులు అతడికే సరుకు ముట్ట చెప్పాలని ఒత్తిడి చేయడం తన ఇంటి వద్ద కౌంటర్ ఓపెన్ చేసి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సదరు బినామీపై ఖమ్మం, చింతకాని, ముదిగొండ, రఘునాధపాలెం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అతనిపై పలు కేసులు నమోదై ఉన్నాయి. భారీగా డంపు నిల్వలు చేసి లారీలతో తోలకాలు జరిపితే అనుమానం వస్తుందని, అధికారులకు మామూళ్లు ముట్టజెప్పాలని బొలెరోలు కార్లలో రేషన్ బియ్యం బస్తాలను నింపుకొని ప్రతిరోజు ఖమ్మం నుంచి భారీగా రేషన్ బియ్యం బస్తాలను రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది.

**బెదిరింపులు, దాడులకు తెగబడుతున్న రేషన్ మాఫియా**

రేషన్ బియ్యం అక్రమ రవాణా లో ఆరి తేరిన నగర శివారు ధంసలాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి, ముదిగొండ ప్రాంతానికి చెందిన అతని సోదరుడు కొందరు డీలర్లను, అధికారులను సైతం బెదిరింపులకు పాల్పడుతూ తమ దారికి తెచ్చుకుంటున్నారని, తమ మాట వినని వారి పై దాడులకు సైతం తెగబడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనా వీరి వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోవడం..? సదరు వ్యక్తులకు అ్నడ దండలు అందిస్తున్నది ఎవరనే చర్చ సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి..

# పారిశుధ్యంపై కమిషనర్ కొరడా!

**డంపింగ్ యార్డుపై నిఘా!**

**ప్రవేశద్వారం, ప్రాంగణంలో సీసీ కెమెరాలు**

డంపింగ్ యార్డు నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రవేశ ద్వారం, అంతర్గత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. యార్డులోని అంతర్గత రహదా రులను పరిశీలించి మరమ్మతులు, అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేసి ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. నిర్వహణ, పరిశుభ్రత, పర్యవేక్షణలో లోపాలపై సంబంధిత ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.

**పని చేయని ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు**

**అవసరమైతే మరో 10 యంత్రాల కొనుగోలు**

వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పనిచేయని యంత్రాలను వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అవసరాన్ని బట్టి కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పారిశుధ్య వాహనాలపై కఠిన నిఘా**

**డ్రైవర్ల విధులు, వాహనాల వినియోగంపై సమీక్ష**

మున్సిపల్ వాహనాలపై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ల నియామకం, విధుల కేటాయింపును సమీక్షించాలని కమిషనర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు సహా అన్ని పారిశుధ్య వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్ లేదా కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**బాధ్యతలు మార్పు.. పర్యవేక్షణ పెంపు**

**డంపింగ్ యార్డు, ఏబీసీ, కంపోస్ట్ షెడ్‌కు ప్రత్యేక అధికారులు**

పారిశుధ్య విభాగంలో బాధ్యతలను స్పష్టంగా కేటాయిస్తూ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. డంపింగ్ యార్డు బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అహ్మద్ పాషా అహ్మద్, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కార్యక్రమ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. శంకర్, కంపోస్ట్ షెడ్ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. మల్లయ్యకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు.

**రోజూ ఏటీఆర్ ఇవ్వాల్సిందే!**

**అధికారులపై జవాబుదారీతనం పెంచిన కమిషనర్**

పారిశుధ్య పనుల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రతి అంశంపై తీసుకున్న చర్యల వివరాలతో రోజువారీ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్) సమర్పించాలని స్పష్టం చేశారు.

**వీధి.. డ్రెయిన్.. డంపింగ్ యార్డు!**

**నగర పారిశుధ్యంపై సమగ్ర ప్రక్షాళనకు కార్యాచరణ**

నగరంలోని పారిశుధ్య సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేలా అధికారులు కార్యాచరణ రూపొందించుకోవాలని కమిషనర్ సూచించారు. డ్రైన్లలో మురుగు, చెత్త తొలగింపు నుంచి డంపింగ్ యార్డు నిర్వహణ, ఫాగింగ్, స్వీపింగ్, పారిశుధ్య వాహనాల వినియోగం వరకు అన్ని అంశాలపై సమీక్షించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది విధుల కేటాయింపు, పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

**నిరక్ష్యానికి నో ఛాన్స్ !ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలే లక్ష  ్యం**

నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని కమిషనర్ స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం, నిరక్ష  ్యంపై బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ, క్షేత్రస్థాయి పర్యవేక్షణను పెంచాలని సూచించారు.



# విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తి పెంపొందించడానికి క్విజ్ పోటీల నిర్వహణ

**-విద్యార్థినీ విద్యార్థులులో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి**

**-ఐటీడీఏ పీవో బి రాహుల్**

**దుమ్ముగూడెం, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపకశక్తి వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడమే కాక పోటీ తత్వంతో మేధాశక్తిని పెంపొందించుకోవడానికి  క్విజ్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు మంగళవారం దుమ్ముగూడెం మండలం రేగుబల్లి 1 లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో పాఠశాలల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహణ సందర్భంగా ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో జరుగుతున్న క్విజ్ పోటీలను పరిశీలించారు ఈ సందర్భంగా పిఓ రాహుల్ విద్యార్థినిలకు పలు సూచనలు ఇస్తూ చదువుతోపాటు ఖాళీ సమయాలలో విద్యార్థినీలు ఒకరికి ఒకరు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన ప్రశ్నలు మరియు సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు వేసుకొని జవాబులు చెప్పుకోవడం వలన పాఠాలు ఉపాధ్యాయులు బోధిస్తున్నప్పుడు కూడా సులభంగా అర్థమవుతుందని అలాగే పరీక్షలు సమయంలో కూడా ఎటువంటి భయాలు గాని సందేహాము గాని మనసులో రాకుండా పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ గ్రేడ్లలో పాస్ కావచ్చని ఆయన అన్నారుగిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల వారీగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయని ఆ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఒక్కొక్క పాఠశాల నుండి నలుగురు చొప్పున ఎంపిక చేసి ఏటీడీవోల పరిధిలో క్విజ్ పోటీలలో ఎంపికలు జరుగుతున్నాయని ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 13న ఐటీడీఏ పరిధిలో జరిగే క్విజ్ పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు ఐటీడీఏ పరిధిలో జరిగిన క్విజ్ పోటీలలో గెలుపొందిన పాఠశాలలకు పాఠశాల అభివృద్ధి కోసం మొదటి స్థానం రెండవ స్థానం గెలిచిన పాఠశాలలకు నగదు పురస్కారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటిడివో రాధమ్మ, పాఠశాల హెచ్ఎం సావిత్రి, భద్రాచలం ఏటిడిఓ పరిధి లోని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి స్ఫూర్తితో బీజేపీ ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ

**కదంతొక్కిన బీజేపీ శ్రేణులు**

**ప్రకాశం స్టేడియం నుంచి మార్కెట్‌యార్డ్ వరకు భారీ ప్రదర్శన**

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 11 ప్రభాతవార్త:**

దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.



రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో ర్యాలీ చేపట్టారు. ఉదయం 9.30 గంటలకు ప్రకాశం స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్‌యార్డ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు,




విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల నిరసన ర్యాలీ

**నెల్లిపాక పిఎసిఎస్ చైర్మన్ బేషరతు గా క్షమాపణ చెప్పాలి.**

**అక్రమ కేసులు ఉపసంహరించాలి.**

**పత్రికా స్వేచ్ఛను కాపాడాలి**

**ఐజెయు,టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు**

అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 11:

జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ పిర్యాదులని వెంటనే ఉపసంహరించుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టులను బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొంటూ, జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ అనుచిత వ్యాఖ్యలను చేసిన నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అశ్వాపురం మండల జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. హెవీ వాటర్ ప్లాంట్ గౌతమీనగర్ కాలనీ గేటు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అశ్వాపురం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ సూర్యప్రకాష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్



వెలమ మరియు ఐజేయు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు పిండిగ వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని, వార్తలను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులను రాజకీయ కార్యకర్తలుగా చిత్రీకరించడం సరికాదన్నారు. జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం, విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై కేసులు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని అన్నారు. జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొన్న వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని తుక్కాని మధుసూదన్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ ఫిర్యాదులను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం అవసరమైతే ఐక్యంగా మరింత పెద్ద ఎత్తున



ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు మణుగూరు డిఎస్పి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిజూరినీ జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ములకలపల్లి గోపినాథ్, పర్స బోయిన రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ పుష్పగిరి, గిగేజూరి ।రిగీ నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రెడ్డి మహేష్ కుమార్, వివిధ ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు కూరపాటి చలపతిరావు, కల్లూరి నరసింహారావు అశ్వాపురం మండలంలోని వివిధ ప్రెస్ క్లబ్ ల జర్నలిస్టులు మేడవరపు సుధీర్, లెనిన్ విజయ్ కుమార్, వెంకట్రావు, అర్జున్, నరేష్, నగేష్ ,కోటి నాగరాజు, సాంబి రెడ్డి ఏడుకొండలు, తూము సత్యం, తోట అశోక్, బండారి బలరాం, మెట్రో శీను, ఏకాంబరం, కె. వి. రెడ్డి, ఓం ప్రకాష్, బాబు, నాగరాజు, అన్న బోయిన సతీష్, గడకారి రామకృష్ణ, గంగరాజు, జూపల్లి కిరణ్, నయీం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం
## బీహార్ కు చెందినవలస కూలిగా గుర్తింపు
## హత్య కోణంలో పోలీసుల కేసు దర్యాప్తు



మధిర ఆగస్టు 11 ప్రభాత వార్త

మధిర పట్టణ శివారు ప్రధాన రహదారి సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. ఒంటిపై తీవ్రమైన గాయాలతో పాటు రక్తస్రావమైన పరిస్థితిలో విగతాజీవిగా పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు మధిర పట్టణ పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న మధిర పట్టణ సీఐ దోమల రమేష్ రూరల్ సిఐ మధు పంచనామా నిర్వహించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుతఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతి చెందిన వ్యక్తి బీహార్ కు చెందిన వలస కూలీ ఎండి తాలీమ్ (45)గా గుర్తించారు. ఇతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన తునికిపాడు ఊటుకూరు గంపలగూడెం ప్రాంతాలలో వలస కూలీగా కుటుంబంతో సహా పనిచేస్తుంటాడని విచారణలో పోలీసులు గుర్తించారు. ఇటీవల కాలంలోనే కుటుంబంతో సహా ఖమ్మం కు వెళ్లి ఖమ్మంలోని జెడ్పీ సెంటర్ ప్రాంతంలో అస్త్ర ఎంబ్రాయిడరీ బోటిక్ సెంటర్లో పనిచేస్తున్నాడని తెలిసింది. కాగా ఇతను సోమవారం ఊటుకూరు ప్రాంతానికి వచ్చినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతను అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ దోమల రమేష్ తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి శవపంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# భార్యపై భర్త కత్తితో దాడి

**-భార్య కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు**

దుమ్ముగూడెం, ఆగస్టు 11 (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ నివసిస్తున్న తుర్రం మహేశ్వరి పై భర్త తుర్రం శివాజి తోట కత్తితో కాళ్లు చేతులపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. దీంతో ఆమె రెండు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మహేశ్వరిని తరలించారు. మంగళవారం ఉదయం డ్వాక్రా డబ్బులు చెల్లించేందుకు బాధితురాలు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి బైరాగులపాడు గ్రామం వెళ్ళింది. ఈ



క్రమంలో మాటు వేసిన భర్త శివాజీ తనతో



తీసుకువచ్చిన తోటకత్తితో ఆమెపై దాడి చేశాడు. గత కొన్ని సంవత్సరాలుగా భార్య భర్తల మధ్య తగాదాలు నెలకొని ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి నిందితుడు శివాజీను అదుపులోకి తీసుకున్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్టేట్ బ్యాంక్ ఉన్నతాధికారిపై ఉద్యోగిని ఫిర్యాదు కేసు నమోదు

మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త

బ్యాంకులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారి తప్పుడు ధోరణితో మాట్లాడిన విషయమై మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఆలస్యంగా తెలిసిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిరిపురం బ్రాంచ్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగిని విధి నిర్వహణలో భాగంగా జరిగిన జూమ్ మీటింగ్ కార్యకలాపాలలో తన పట్ల జరిగిన అలసత్వంపై బ్యాంకు ఉన్నతాధికారిగా ఉన్న శ్రీనివాసరావు తో ఫోన్లో వివరణ ఇచ్చే క్రమంలో ఆయన తన పట్ల అనుచితంగా తన వ్యక్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన విషయమై ఆవేదనకు గురైన సదరు ఉద్యోగిని సోమవారం మధిర పట్టణ పోలీస్ లకు సంఘటనపై ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారి పై ఒక ఉద్యోగిని ఫిర్యాదు చేయడంతో ఏ అంశం బ్యాంకు ఉద్యోగుల లో చర్చనియాంశంగా మారింది.

## ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ 40వ రోజు ఆందోళన

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏహెచ్‌పీ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్), సీహెచ్‌పీ (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో మంగళవారం 40వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రైవేటీకరణ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్. కె. యస్మీన్, జేఏసీ నాయకులు డి. ఉమామహేశ్వరరావు, బ్రహ్మాజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్,



మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్రకళాధర్, ప్రకాష్, పావని, లక్ష్మి, రిజ్వానా, వాహిని తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డల చదువుకు చేతన చేయూత

పాల్వంచ, ఆగష్టు 11 ప్రభాతవార్త:

విద్యకు దూరం కాకుండా వలస ఆదివాసి గ్రామాల విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పాల్వంచ మండలం నర్సంపేట మండల పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కొంగర రామచంద్రరావు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రూప్లా నాయక్ అధ్యక్షతన జరిగింది. రాజీవ్ నగర్ వలస ఆదివాసి గ్రామం నుంచి నర్సంపేట పాఠశాలకు వచ్చి చదువుకుంటున్న 35మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి. శైలజ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. వలస ఆదివాసి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక



ఇబ్బందులను అధిగమించి విద్యను కొనసాగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు అన్నపూర్ణ, భద్రయ్య, సునీత, మడివి పందు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో జాప్యం వద్దు

**ప్రతి అంశంపై చర్యలు తీసుకుని**

**నివేదిక ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



**ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 11.**

ఎస్సీ, ఎస్ టి అట్రాసిటీ చట్టం అమలకు సంబంధించిన జిల్లా, మండల, గ్రామస్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు మీ సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమీక్ష నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఆక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాసిల్దారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రతి మండలంలో కనీస 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మన డ్రీం కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ గుర్తింపు కార్డు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాలను నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. తమకు తెలిసిన ఎవరైనా మాదక ద్రవ్యాలు వంటి మత్తు అలవాట్లకు గురైయితే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలల్లో సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలియజేశారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు. పేదలు అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలియజేశారు.ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వ మంజూరు చేసిన పరిహారం త్వరిత గతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే బాధితులకు ఎస్సీ, ఎస్పీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తయి నివేదిక అందిన తర్వాత ఏ ఫైల్ ను పెండింగ్ లో ఉంచరాదని, పరిహార ఫైళ్లను ప్రాధాన్యత ప్రతిపాదిగా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టి అట్రాసి చట్టం కింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని కలెక్టర్ సూచించారు. కోర్టులో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలో అప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయమందుల సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సిపి సునీల్ దట్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టి అట్రాసిక్ చట్టం కింద 62 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలి, 53 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్ టి అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎస్సీ, ఎస్పీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు బి ఏ ఎస్ పథకాన్ని విస్తరించి నందుకు జిల్లా కలెక్టర్లు అభినందించారు. ఎస్సీ, ఎస్టి విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రసాదించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్ విజయలక్ష్మి, ఎస్సీ, అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిని జి జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, డిఆర్డిఓ శ్రీరాం, డీఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, బి డబ్ల్యు ఓ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు సంబంధిత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## యూడిఎఫ్ పనులు వేగవంతం చేయాలి

**-ప్రధాన రహదారులపై ప్యాచ్ వర్క్స్, ఫుట్‌పాత్**

**పనులను త్వరగా పూర్తి చేయాలి**

**-వర్షాలు, ఎలినోవా ప్రభావాన్ని దృష్టిలో**

**ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలి**

**-మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం టౌన్,ఆగస్టు11(ప్రభాత వార్త):**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షి ంచి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా యూ డి ఫ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై ఎక్కడైనా ప్యాచ్ వర్క్స్ అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టి అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎలినోవా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైప్‌లైన్లలో లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నీరు వృథాగా పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరద పరిస్థితులపై ప్రత్యేక సమావేశం నిర్వహించి,ప్రభావిత ప్రాంతాల స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది మరియు వాలంటీర్లతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని కమిషనర్ ఆదేశించారు. వాలంటీర్లతో నిరంతరం టచ్‌లో ఉంటూ, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.



# సి.బి.ఎస్.ఇ జాతీయ పోటీలకు హార్వెస్ట్ విద్యార్థి

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 11, ప్రభాత వార్త:**

సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్ ను ఖిఏలూరుఖి లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని కాంస్య పతకాలు సాధించమేకాక అండర్ 19 బాలుర విభాగంలో మోహిత్ కృష్ణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హార్వెస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి తెలిపారు.ఈ నెల 7 నుండి 9వ తారీఖు వరకు సి.బి. ఎస్.ఇ 7వ క్లస్టర్ గేమ్స్ ఏలూరులోని సి.ఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ లో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు 40 పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా అండర్17 బాలుర విభాగంలో తమ విద్యార్థులు నిరుపమ్ (9వ తరగతి), చేతన్ (8వ తరగతి),



ధృవ్ (6వ తరగతి) టీమ్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ను సాధించపారు. అలాగే అండర్ 19 బాలుర విభాగంలో అనాస్ ఫాజుల్లా (10వ తరగతి), మానస్ వర్ధన్ (12వ తరగతి), మోహిత్ కృష్ణ (12వ తరగతి) లు కూడా టీమ్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ ను సాధింపారు. మోహిత్ కృష్ణ, వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి అక్టోబర్ లో వడోదర (గుజరాత్) లో జరగబోయే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఎంపికయ్యారని తెలియజేశారు. సి.బి.ఎస్.ఇ. క్లస్టర్ గేమ్స్ లో విజేతలయిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ పోటీతత్వాన్ని పెంపొందించడానికి చదువుతోపాటు ఇతర క్రీడాంశాలకు కూడా తగిన ప్రాధాన్యాన్ని ఇస్తూ జాతీయ వేదికలపై హార్వెస్ట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను నిలిపేలా వారికి ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం వల్లనే వెళ్ళిన ప్రతీచోట వతకాలు సాధిస్తున్నామని, విద్యార్థులను విజేతలుగా నిలవడమే లక్ష ్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఎల్ఆర్ఎస్ఎల్ I దరఖాస్తులు పరిష్కరించాలి

**-టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షలో**

**మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**

**ఖమ్మం టౌన్,ఆగస్టు11 (ప్రభాత వార్త):**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఎల్ ఆర్ స్ దరఖాస్తుల్లో ఎల్ 1 స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సెప్టెంబర్ 30వ తేదీలోగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత టైమ్‌బాండ్‌లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అనుమతుల ప్రక్రియలో జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు.గ్రీవెన్స్



దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా అటెండ్ చేసి, నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.




## ఏఐటీయూసీ నేత గట్టయ్య ను సన్మానం

### శుభాకాంక్షలు తెలిపిన బిఎంఎస్ నేత మొగిలి పాక

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:



ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శిగా నియమితులైన జె. గట్టయ్యను కార్మికులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్మెంట్ కి చెందిన కార్మికులు బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మొగిలి పాక రవి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా మొగిలి పాక రవి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్వాలిటీ డిపార్ట్మెంట్ లోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కా రాన్ని దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించేందుకు తమ తో కలిసి రావాలని కోరారు. ఆర్ సి హెచ్ పి. హెచ్ ఓ డి లింగ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి, మొగిలి పాక రవి, దివ్య, కేరన్, దేవి, నస్రిన్, పూర్ణచంద్రరావు, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### కాంగ్రెస్ నూతన కమిటీలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. చంద్రాలగూడెం, రేగులగూడెం, మల్లారం, లక్ష్మీ మ్రదేవిపల్లి, ఉల్వనూరు, మందరికలపాడు, మొండికట్ట (సత్యనారాయణపురం), కారేగట్టు, ప్రభాత్‌నగర్ (రెడ్డిగూడెం), యానంబైల్, కిన్నెరసాని గ్రామాల్లో పర్యటించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల నియామక కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ కమిటీలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగిరెడ్డి భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచులు వాసం రుద్ర, వజ్జ లలిత, కొర్స విజయ, మొక్కటి ధనలక్ష్మి ్మ, కుంజా సుధాకర్, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కొండం వెంకన్నగౌడ్, బాలినేని నాగేశ్వరరావు, వాసం మంగయ్య, చౌగాని పాపారావు, బరపటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వజ్జ నరేష్, తండా సూరయ్య, పడిగ కోటేశ్వరరావు, వర్సా నారాయణ పాల్గొన్నారు.



# కార్మిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### సింగరేణి నూతన అధికారులను కలిసి సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో నాయకులు జీఎం పర్సనల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్, జీఎం అజయ్‌కుమార్, జీఎం ఎడ్యుకేషన్ గడిపెల్లి రాజేంద్రప్రసాద్‌లను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలో కార్మికులకు సంబంధించిన పలు సమస్యలు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందని నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం జరిగేలా యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరిస్తే సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ అంశాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపాలకుల రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు కత్తెర్ల రాములు, ఆఫీస్ బేరర్లు సందేబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, ఎం. ఆర్. కె. ప్రసాద్, సురేందర్, నాయకులు మెంగన్ రవి రాజకుమార్, భరణి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో డైరెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం

రుద్రంపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:



మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సీ. హెచ్. వెంకటరమణను డైరెక్టర్ (పి!!పి) శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని గనుల వారీగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రాజెక్టుల పురోగతి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు నాణ్యత, రవాణా, యంత్రాల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. ఆయా విభాగాల అధికారులు తమ విభాగాల పురోగతిని డైరెక్టర్ (పి!!పి)కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు గనుల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని సూచించారు. కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనకు సమష్టి కృషితో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి!!పి) కె .వెంకటేశ్వర్లు తో పాటు ఏరియా జీఎం సీ. హెచ్. వెంకటరమణ, ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఏజెంట్ పీవీకే రామ్ భరోస్ మహాతో, ఫైనాన్స్ (ఏజీఎం) బిబత్స, ,ఏజీఎం (సివిల్)రామకృష్ణ , డిజిఎం (ఐఈడి) యోహన్, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసి చేపించుకోవాలి

కొత్తగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ రంగ ఎల్పిజి సరఫరా కంపెనీలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ల ఇకేవైసీని పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన నేపథ్యం లో సింగరేణి సూపర్ బజార్ (ఎస్సీసీ స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్పిజి గ్యాస్ తీసుకునే వినియోగదారులు అందరూ కూడా ఇకేవైసీని పూర్తి చేయాలని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ !! పిఎం జి. వి. కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. సింగరేణి సూపర్ బజార్ (ఎస్సీసీ స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ , ఎల్పిజి సరఫరాకు సంబంధించిన ఇకెవైసి ప్రక్రియను 16 ఆగస్టు, 2026 లోగా పూర్తి చేయాలని కోరడమైనది. ఇందుకోసం వారు వెంటనే సింగరేణి సూపర్ బజార్ అధికారులను సంప్రదించడం ద్వారా గానీ, లేదా పైన పేర్కొన్న గ్యాస్ సరఫరా కంపెనీల అధికారిక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అప్‌డేట్ చేసుకోవడం ద్వారా గానీ అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు.

## పీసా మొబిలైజర్లు పెండింగ్ వేతనాల విడుదలకు అర్జీ

పాల్వంచ, ఆగస్టు 11, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి అనూషను పీసా మొబిలైజర్లు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పీసా మొబిలైజర్లు తమ సమస్యలను జిల్లా అధికారికి వివరించారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేత నాలను వెంటనే విడుదల చేయాలని, అలాగే పీసా మొబిలైజర్లకు కనీస వేతనంగా నెలకు రూ. 18 వేల చెల్లించేలా ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను తెలియజేయాలని అధికారిని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇస్లావత్ లాలు, వజ్జా రమణ, వీణరావు, పుల్లారావు, రమేష్, సబిత, పద్మ, పార్వతి, వెంకటేశ్వర్లు, మోహన్ పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు మంగళవారం రోజున శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాస బోనాలు సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని అనేకమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బైరెడ్డి సతీష్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పనుల పేరిట అవినీతిని అరికట్టాలి




**నాసిరకంతో నిర్మిస్తున్న రోడ్లను**
**అండర్ కరెంట్ కేబుల్ పనులను**
**వెంటనే ఆపాలి**
**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**
**మధిర మున్సిపాలిటీ ముట్టడి..**
**కార్యాలయం ఎదుట ధర్నా లో**
**మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త



క్తాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిర పట్టణం లో అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మధిర పట్టణం లో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా మంగళవారం మధిర పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో మధిర పట్టణం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు, సుందరీకరణ జరిగిందని కానీ ఇప్పుడు మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో విధ్వంసం జరుగుతుందని విమర్శించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి గా భట్టి విక్రమార్క కేవలం కమీషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పట్టణం లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెప్పుకోదగిన అభివృద్ధి పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కనీస నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టానుసారంగా మార్కింగ్ చేసి కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇప్పటికే పట్టణం లోని రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశారని వాటికి మరమ్మతులు చేయకుండానే మళ్లీ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ పేరుతో రోడ్లను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మధిర లో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరైన విధానంలో నడవకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీను అరిగే శ్రీను బొగ్గుల భాస్కర్ రెడ్డి ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి చిత్తారు నాగేశ్వరరావు బిక్కి ప్రసాద్ భువనగిరి నారాయణ పరిష శ్రీనివాస్ ఇక్బాల్ లతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సమస్యలపై వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ కు అందజేశారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు

**మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**



మధిర ఆగస్టు 11 ప్రభాత వార్త

మ్మధిర మున్సిపాలిటీలో మధిర పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోనదని కుమార్ కౌన్సిలర్లు విమర్శించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి ని చేపట్టి పట్టణంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ రోడ్డు వైడనింగ్ ఇతర అభివృద్ధి కార్యక్రమాల పారదర్శకత నాణ్యత లోపల పై ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వేదికగా చైర్పర్సన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కమల్ రాజు చేసిన విమర్శలను ఖండించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మధిరకు జరిగింది ఏమీ లేదని,కాంగ్రెస్ హయాంలోనే శరవేగంగా అభివృద్ధి కొనసాగుతున్నదని దీనిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆమె పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణ, బైపాస్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయి సాంకేతిక సూచనలు,నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏ వ్యాపారికైనా, భవన యజమానికైనా ఇబ్బంది కలిగించే ఉద్దేశం మున్సిపాలిటీకి లేదని,50 అడుగుల రోడ్డు విషయంలో నిబంధనలు ఉల్లంఘించామని ఆరోపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ ఉల్లంఘన జరిగిందో ఆధారాలతో చూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దోర్నాల శిరీష, బెజ్జం రాజు, మోదుగు నాగలక్ష్మి, శ్రీపాలశెట్టి వెంకట్రావు, నకిరికంటి రాజేశ్వరి, ములకలపల్లి వినయ్ కుమార్, ధారా నాగార్జున పాల్గొన్నారు.

# భూకబ్జా యత్నాలను అడ్డుకుని రైతుకు రక్షణ కల్పించాలి

**కలెక్టర్‌కు సీతారాం నాయక్ ఫిర్యాదు**

కొత్తగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త:



జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టు మల్ల గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమిలో అక్రమంగా ప్రవేశించి పంటను ధ్వంసం చేసి, పామాయిల్ మొక్కలు నాటుతూ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు భూక్యా సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతు భట్టు హరి తరఫున కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవో రామకృష్ణకు ఫిర్యాదు ప్రతిని అందజేశారు.గట్టు మల్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 120లో 9.01 ఎకరాలు, 119/ఏ/1లో 1.01 ఎకరాల భూమికి భట్టు శ్రీనివాస్ పేరుపై పట్టా పాస్‌బుక్‌లు, భూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. శ్రీనివాస్ విదేశాల్లో ఉండటంతో భట్టు హరికి స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.గతంలో బోరు, ఫెన్సింగ్ ధ్వంసం వంటి ఘటనలు జరిగాయని, దీనిపై పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఇటీవల 40-50 మంది భూమిలోకి ప్రవేశించి పత్తి పంటను ట్రాక్టర్‌తో దున్ని నాశనం చేయడంతో పాటు పామాయిల్ మొక్కలు నాటినట్లు ఆరోపించారు. ప్రశ్నించి నందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.భూక్యా సీతారాం నాయక్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవ హక్కుదారులను నిర్ధారించాలని, పంట నష్టం, అక్రమ ప్రవేశం, బెదిరింపులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత రైతుకు పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు సాగు జలాలు ఇవ్వాలి

**వెంగళరావు ప్రాజెక్టు ఆయకట్టును పెంచాలి**
**వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి**
**పెండింగ్ పోడు పట్టాలు అందించండి .**
**. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష**

చంద్రుగొం డ ప్రభాతవార్త




జిల్లా గోదావరి జలాలను వేరే ప్రాంతాలకు తరలించే ముందు స్థానికంగా ఉన్న భూములకు సాగునీరం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం మండలానికి చేరుకుంది. స్థానిక ప్రధాన సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అపారమైన సహజ వనరులను ప్రభుత్వం కారు చౌకగా దోచుకుపోతోందని మండిపడ్డారు ప్రధానంగా గోదావరి జలాలను స్థానిక భూములకు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న వెంగళరావు ప్రాజెక్టు మరమతుల పూర్తి చేసి మూడు వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని చెప్పారు. దశాబ్దాల క్రితం వలస వచ్చిన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా పాలకులు అడ్డుపడటం సిగ్గుచేటని రాజ్యాంగం కల్పించిన హక్కులను వాళ్ళకి వర్తింపచేస్తూ వాళ్ల పిల్లల భవిష్యత్తు కోసం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూముల వ్యవహారంలో అటవీ అధికారి శ్రీనివాసరావు మృతి బాధాకరమే అని, సిపిఐ గా శ్రీనివాసరావు మరణ వ్యవహారాన్ని తాము ఖండించామని తెలిపారు. కానీ దానిని బూచిగా చూపించి పోడుదారులపై దౌర్జన్యాలు దాడులు చేయటం సరికాదని ఇప్పటికైనా జిల్లాలో మిగులు పోడుదారులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాకి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతోందని అన్నారు తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, డి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమాలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దసురు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, శీరీ ఫహీం, గార్లపాటి రామనాథం బోర్ర కేశవులు జడ శ్రీను రామ లక్ష్మయ్య ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్ తదితరులు పాల్గొన్నారు

## శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ప్రత్యేక తనిఖీలు

### మణుగూరు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

మణుగూరు పట్టణంలోని శివలింగాపురం ప్రాంతంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను విస్తృతంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా నివాస గృహాల్లో అడుగడుగునా తనిఖీలు చేపట్టడంతో పాటు వాహన సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మణుగూరు డీఎస్పీ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ లక్ష్యంగానే ఈ తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. సోదాల్లో భాగంగా సరైన పత్రాలు లేని 64 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను సీజ్ చేశాం. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 5 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాం అని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల నంబర్ ప్లేట్లను పరిశీలించిన డీఎస్పీ, పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే చెల్లించాలని వాహనదారులకు సూచించారు. అనుమతి పత్రాలు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్సైలు నగేష్, రాజేష్, ఏఎస్ఐ భాస్కరరావు, హెడ్ కానిస్టేబుళ్ళు దామోదర్, బాలాజీ, మురారి, కాశి, బుచ్చిబాబు, శంకర్, ఝాన్సీ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షునిగా భూక్యా ప్రసాద్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

జూలూరుపాడు మండల గ్రామ పంచాయితీ సర్పంచుల సంఘం అధ్యక్షునిగా అన్నారుపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం సర్పంచ్ లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని









కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా భూక్య ప్రసాద్ తో పాటు ఉపాధ్యక్షురాలిగా సాయిరాంతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ సుమలత, ప్రధాన కార్యదర్శిగా అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటి సువార్త, సంయుక్త కార్యదర్శులుగా బానోత్ కృష్ణ, సంఘం లక్ష్మి కుమారి, కోశాధికారిగా గంగావత్ నవీన్, ప్రచార కార్యదర్శిగా భూక్య చంద్రబాబు, గౌరవ సలహాదారులుగా చింతా జగన్నాథం, లాకావత్ రెడ్డి, 10 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్ లకు ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు వచ్చినా వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలతో అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలు



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు11:**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఐటిఐ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఫిట్టర్ మొదటి సంవత్సరం విద్యార్థులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ (564), షేక్ ఆజాం బాబా (552), ఎలక్ట్రీషన్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు కే.గోపీచంద్ (557), పిరినాకి జస్వంత్ (549), పి.సింధు (532)లను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అవగాహన చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐటిఐ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓ.సారంగపాణి, ఏటీవోలు జీవి.కృష్ణారావు, మయా శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, నాయకులు మాధవరావు, పాల్వంచ రాములు, గాండ్ల సురేష్, గోరంట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన ఉన్నత విద్యాశాఖ జేడీ



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు11:**

మణుగూరులో ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. ఉన్నత విద్యాశాఖ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. కమిషనర్ చొరవతో కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న భవనాలను, వసతులను పరిశీలించిన జేడీ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ నిధులు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. కళాశాలల యజమాన్యాలు ఫీజుల నెపంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసీలు ఆపివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సర్టిఫికెట్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ వసూళ్లకు పాల్పడే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ నాయకులు జి.సాయి చరణ్, డి.ప్రేమ్ చరణ్, లక్ష్మీ నరసింహ, మనోజ్, సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:**

పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, మణుగూరు మండలాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామాల వారీగా మౌలిక సదుపాయాలు, తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంత రం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమస్యలను తన దృష్టికి తీసు కొస్తే అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 11:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, సామాజిక అవగాహన పెంపొందించుకుంటూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరులోని జడ్పీహెచ్ఎస్ కోఎడ్యుకేషన్ పాఠశాలలో ఉదయం విద్యార్థులతో కలిసి ఆయన ప్రార్థన గీతంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సామాజిక అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ శాఖలైన ఎంఆర్ఓ, ఎంపీడీవో, పోలీస్, ఫైర్, వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీల విధులు, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ లోను యూరియా పేరుతో దోపిడి

### బస్తాకు రూ. 30 అదనంగా వసూలు

**కట్టంగూర్,ఆగస్టు 11, ప్రభాతవార్త**

రైతుకు సహకారం అందించేందుకు ఏర్పాటైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లోనూ రైతులు దోపిడీకి గురవుతున్నారు. కట్టంగూర్ ప్రాథమిక సహకార సంఘంలో ఎరువుల బస్తాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ దోచుకుంటున్నారు. ట్రాన్స్పోర్ట్ పేరుతో బస్తాకు రూ. 30 అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువునా ముంచు తున్నారు. వ్యవసాయ పరపతి సంఘానికి 888 బస్తాల యూరియాను సరఫరా చేశారు. రూ. 266 లకు బస్తా చొప్పున విక్రయించాల్సి ఉండగా ట్రాన్స్పోర్ట్, హమాలీ చార్జీల పేరుతో రూ. 30 అదనంగా వసూలు చేస్తున్నారు.

# ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాల మంజూరు చేయించండి

.ఇల్లందు అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ప్రోగ్రెసివ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,వర్కర్స్,యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో మంగళవారం, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కి హాస్పటల్ న ా ఎ రి ం డ ం ట చంద్రశేఖర్,కి,వినతిపత్రంఅందజేశారు.అనంతరం టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి పాల్గొని వారికి వివరిస్తూ 30 మందికార్మికులకు జూన్ జూలై 2 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 11 మందికి జీతాలు ప్రభుత్వం ఇవ్వడం ఏమిటి అని ఎమ్మెల్యే దృష్టికితీసుకువచ్చారు.ఈవిషయాన్ని సంబంధిత



మంత్రి తో, అధికారులతో మాట్లాడి 30 మంది కార్మికులకు జీతాలు వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాకూబ్ షా వలి, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఈ ఇచ్చే అరకొర జీతాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలవడం లేదనిఆవేదనవ్యక్తంచేశారు.పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న ఫస్ట్ తారీకు జీతాలు కాంట్రాక్టు కార్మికులకు ఇస్తానన్న ముఖ్యమంత్రి



ఇవ్వడం లేదని ఈ కార్మికులకు కూడా మొదటి తారీకునాడుజీతాలుఅందేవిధంగాప్రభుత్వందృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, కృష్ణవేణి, నిషార్, సుజాత, దేవేందర్, కవిత, లక్ష్మి, సుజాత, ప్రమీల, లలిత, రోహిత్, సురేష్, శ్రీనాథ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ నూతన కమిటీ



ఇల్లందు అర్బన్, ఆగస్టు 11, ప్రభాత వార్త:

ప్రభుత్వ విద్యారంగ సంక్షోభం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, విద్య పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్షయాన్ని విడనాడాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గంగాధర్ గణేష్ అన్నారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగ సమస్యలు విద్యార్థుల భవిష్యత్తు అనే అంశంపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆయుష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గంగాధర్ గణేష్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు.విద్య ప్రతి పౌరుడి హక్కు అని, దేశ అభివృద్ధి, సామాజిక ప్రగతికి నాణ్యమైన విద్య ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, పెరుగుతున్న ఫీజులు, ప్రైవేటు విద్యాసంస్థలపై నియంత్రణ లోపం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వంటి సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీఎస్‌యూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వెనిషిక, ఉపాధ్యక్షురాలిగా మినీ, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనరసింహ, సహాయ కార్యదర్శిగా సికిందర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా అక్షయ, సిద్ధు, రాజేష్, స్రవంతి, రఫీ, సౌందర్య తదితరులు ఎన్నికయ్యారు.

# నిర్లక్ష్యం నీడనా ప్రభుత్వ పాఠశాలలు

## సమయపాలన పాటించిన ఉపాధ్యాయులు భ్రష్టు పట్టిన విద్య వ్యవస్థ



ఆళ్లపల్లి 11ఆగష్టు ప్రభాతవార్త:

సర్కార్ బడులకు సమయపాలన లేకుండా పోతుంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమానంగా ప్రైమరీ పాఠశాలలకు సమయాన్ని పొడిగించిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.విద్యావ్యవస్థ నిర్లక్ష్యం నీడన ప్రభుత్వ పాఠశాలలు మారినాయని గౌర వపదమైన ఉపాధ్యాయ వృత్తులో ఉండి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే సమయపాలన పాటించకపోవడం విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో విద్యాలయాలు ఉపాధ్యాయుల పై మీడియా పత్రికలలో వచ్చిన జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుందని ప్రజలలో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలో మంగళవారం వెంకటాపురం పాఠశాల 3.35 నిమిషాలకే పాఠశాలలకు తాళాలు వేసి ఉపాధ్యాయులు వెళ్లిపోయారు. గ్రామాలలో ప్రజలు తమ పిల్లల్ని ఉపాధ్యాయులను నమ్మి పాఠశాలలు పంపిస్తే విద్యార్థులు సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో ఉంటారని నమ్మకంతో పనుల నిమిత్తం వెళ్తూ ఉంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలు సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు ముందుగానే పాఠశాలకు తాళాలు వేసి వెళ్లడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లకుండా ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటారని



తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ ఎలా బ్రష్టు పట్టకుండా ఉపాధ్యాయులు విధులకు గైరాజు కాకుండా ఎఫ్ ఆర్ ఎస్ ను ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులు కొందరు కొన్ని పాఠశాలల సంబంధించిన గ్రామాలలో సిగ్నల్ నెట్వర్క్ లేకపోవడంతో ఒక వరంలాగ బావించి సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు లేటుగా రావడం సమయం ముగించకుండానే విద్యార్థులను పంపించి పాఠశాలలు తాళాలు వేసి వెళ్ళిపోతున్నారు. ఇంతవరకు మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవని మండలంలో విద్యార్థుల విద్యా వ్యవస్థ ఎలా ఉంటుందో జిల్లా అధికారులు పరిశీలించాలని తక్షణమే జిల్లా విద్యాశాఖ స్పందించి మండలంలోని ఉన్న పాఠశాల పరిస్థితిని ఉపాధ్యాయుల సమపాలన పాఠశాలలో విద్యార్థుల విద్యపై తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ ని వివరణ అడగగా ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 4.15 నిమిషాల సమయం వరకు ఉండాలని ప్రైమరీ పాఠశాలకు నాలుగు గంటల వరకు పాఠశాలలు ఉంటాయని తెలియజేస్తుండగా శరవాణి సిగ్నల్ కట్ కావడంతో అందుబాటులోకి రాలేదు

# డివిజనల్ ఇంజనీర్‌గా జె. భద్రు పవార్ బాధ్యతల స్వీకరణ.

పాల్వంచ,ఆగస్టు 11,ప్రభాత వార్త:



తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) పాల్వంచ డివిజన్‌లో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)గా జె. భద్రు పవార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు ఖమ్మంలో డివిజనల్ ఇంజనీర్ (ఎంఆర్టీ)గా విధులు నిర్వహిస్తూ బదిలీపై పాల్వంచకు వచ్చారు.ఇదిలా ఉండగా,ఇప్పటివరకు పాల్వంచలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)గా పనిచేసిన నందయ్య భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్)గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది నూతన డివిజనల్ ఇంజనీర్ జె.భద్రు పవార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 20 ఏళ్ల సేవకు కన్నీటి వీడ్కోలు..

## యాదాద్రి వైటీపీఎస్‌కు బదిలీ అయిన సేఫ్టీ ఏడీఈ నాగయ్య.

పాల్వంచ, ఆగస్టు 11,ప్రభాత వార్త:



పాల్వంచ కేటీపీఎస్‌లో రెండు దశాబ్దాల పాటు సేవలందించిన సేఫ్టీ విభాగం ఏడీఈ శనగ నాగయ్య యాదాద్రి వైటీపీఎస్‌కు బదిలీ కావడంతో కేటీపీఎస్ సేఫ్టీ డివిజన్,ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆయనకు భావోద్వేగ వీడ్కోలు పలికారు.ఇన్నేళ్లుగా కలిసి పనిచేసిన సహచరులు తమ ఆత్మీయ అధికారిని వీడ్కోలు చెప్పే సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. శనగ నాగయ్య తన ఉద్యోగ ప్రస్థానాన్ని అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా ప్రారంభించి,డీఈగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం ఏడీఈగా సేవలందించారు.విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ,బాధ్యతాయుతమైన పనితీరుతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,లంచాలకు దూరంగా ఉంటూ తన విధులను సమర్థంగా నిర్వర్తించారని సహచరులు కొనియాడారు.సేఫ్టీ డివిజన్‌లో చిన్న ఉద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు అందరితోనూ ఆత్మీయంగా మెలుగుతూ, మహిళా ఉద్యోగులను "అమ్మ", పురుష ఉద్యోగులను "చిన్నా" అంటూ పలకరించే ఆయన తీరు అందరి అభిమానాన్ని చూరగొంది.

అవసరమైనప్పుడు సలహాలు ఇస్తూ, కష్టసమయంలో అండగా నిలుస్తూ కుటుంబ పెద్దలా వ్యవహరించేవారని ఉద్యోగులు గుర్తుచేసుకున్నారు.ఫైర్ స్టేషన్ సిబ్బందితోనూ ఆయనకు సన్నిహిత అనుబంధం ఉండేది.భద్రతా చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారితో సమన్వయంతో పనిచేసిన నాగయ్య బదిలీ సందర్భంగా ఫైర్ స్టేషన్ సిబ్బంది కూడా భావోద్వేగానికి గురయ్యారు. "సార్ మా అధికారి మాత్రమే కాదు..మా కుటుంబ సభ్యుడిలా ఉండేవారు" అని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనగ నాగయ్య మాట్లాడుతూ, పాల్వంచ కేటీపీఎస్‌లో 20 ఏళ్లపాటు పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభవమని తెలిపారు. ఇక్కడ ఏర్పడిన ఆత్మీయ అనుబంధాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని,

# బీపీడీపీ ప్రణాళికపై అధికారులతో సమీక్ష

పాల్వంచ,ఆగస్టు 11: ,ప్రభాత వార్త




:పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బ్లాక్ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్ (బీపీడీపీ) రూపకల్పనపై మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన నిధులు,అవసరమైన అభివృద్ధి పనులు,ప్రాధాన్యతా అంశాలపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి బీపీడీపీ ప్రణాళికలో చేర్చాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీటి సరఫరా, పారిశుధ్యం,గ్రామీణ రహదారులు తదితర పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు అవసరమైన నిధులు,చేపట్టాల్సిన పనుల వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి ప్రణాళికలో పొందుపరచాలని సూచించారు.సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన ప్రాధాన్యతా అభివృద్ధి పనుల వివరాలను,వాటికి అవసరమైన నిధుల అంచనాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన ఎమ్మెల్యే మన బడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

**ఏకలవ్య స్కూల్ సందర్శన**

**విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే**

**విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం**



దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:



మండలంలోని గండుగులపల్లిలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం 'నేను సైతం చేయూత విద్యా అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విద్యాయాత్ర మన ఎమ్మెల్యే మన బడి అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలమని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం చీకటిమయం అవుతుందని హెచ్చరిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలు, చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని, విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే తరగతి గదులు, హాస్టల్, తాగునీరు ఇతర మౌలిక వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు రంతరం నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా టిఫిన్ చేస్తూ వారి సమస్యలు, చదువు విశేషాలను అడిగి తెలుసుకు న్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్య ంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇదవ్వ,



దమ్మపేట మండలం ట్రైనింగ్ కలెక్టర్ మురళి, ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతి రావు, సిఐ నాగరాజు, ఎసఐ రాజేష్, కాక రమేష్ పాల్గొన్నారు.

# వేటగాళ్ల విద్యుత్ వైర్లు తగిలి మూగ జీవాలు మృతి

**రైల్వే ప్రమాదంలో మృతి చెందినట్లు వేటగాళ్లు చిత్రీకరణ**

**ఆరుగురు అనుమానితులపై స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు**

**ఫారెస్ట్ కార్యాలయానికి కూత వేటి దూరములో ఘటన**



చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండలంలో వన్యప్రాణుల వేటగాళ్లు విజృంభిస్తున్నారు. నిన్న మొన్నటివరకు అడవులలో వేటగాళ్లు జంతువుల వేట కోసం విద్యుత్ వైర్లు అమర్చి వేటాడుతూ అడివి జంతువుల మాంసాన్ని సంతలో అమ్మినట్లుగా యదేచ్ఛగా మండలంలో అమ్ముతున్నట్లు ఆరోపణలు వినబడుచున్నాయి అందులోనే భాగంగానే చంద్రుగొండ మండల కేంద్రం ఫారెస్ట్ కార్యాలయానికి కూత వేటు దూరములో ఉన్న అయ్యన్నపాలెం గ్రామానికి ఆనుకొని ఉన్న ఓ మామిడి తోటలో అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి లక్షలు విలువచేసే రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోనికి వెళితే....దామరచర్ల గ్రామానికి చెందిన యత్తపు రామారావు (పాల) రామారావుఅనే రైతు గత 15 సంవత్సరాల నుండి అయ్యన్నపాలెం లో ఉన్న మామిడి తోటలో డైరీ ఫామ్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. పోయిన గురువారం అదే మామిడి తోటలో సాయంత్రం రెండు గేదలు మేతకు వెళ్లి తిరిగి రాకపోవడంతో రామారావు చుట్టుప్రక్కల మరియు కుంట లలో వెతికిన కనిపించ పోవడంతో ఆ రోజు నుండి సోమవారం వరకు వెతుకుతుండగా తను డైరీ ఫామ్ కు ఆనుకుని ఉన్న బుసా శ్రీనివాసరావు మామిడి తోటలో దుర్వాసన రావడంతో రామారావు వెళ్లి పరిశీలించగా విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేద ఒకటి కనిపించింది మృతి చెందిన గేద రామారావుది అనే నిర్ధారించుకున్న రామారావు మరో గేద కోసం వెతకగా రైలు ప్రమాదంలో గుర్తించినట్లుగా దగ్గర్లోనే ఉన్న రైల్వే ట్రాక్ పై పడేసినట్లు గుర్తించారు. దీంతో గ్రామంలోని అడవి జంతువులనువేటాడుతున్న అనుమానితులకు కొందరికి ఫోన్ చేసి అడిగిన మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లు తెలపడంతో సోమవారం రాత్రి ఆరుగురు అనుమానితుల పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రామారావు తెలిపారు.మంగళవారం ఉదయాన్నే గ్రామంలో అనుమానితులపై ఫిర్యాదు చేసినట్లు గ్రామంలో గుప్పుమన్నది దీంతో ఫిర్యాదుల లో తమ పేర్లు ఉన్నట్లు తెలుసుకున్న కొందరు నేరుగా రామారావుకి ఫోన్ చేసి మాకు ఆ ఘటనకి ఎలాంటి సంబంధం లేదు దయచేసి మా పేర్లను తొలగించాలని వేడుకున్నట్లు సమాచారం.మరి కొందరైతే అదే గ్రామంలోని కొందరు నాయకులతో రాజీ కుదిరిచ్చే అందుకు రాయబారాలు చేస్తున్నట్లు తెలుస్తుంది పోలీసులకు ఫిర్యాదు చేసి 48 గంటలవుతున్న ఎలాంటి స్పందన లేకపోవడంతో పాటు మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచినట్లు సమాచారం

**ఈ ఘటనపై ప్రభాతవార్త పసిగట్టి పోలీసుల వివరణ కోరగా.....** హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ మాట్లాడుతూ రామారావు అనే వ్యక్తి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి తన రెండు గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందాయని ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే అన్నారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించాము కాకపోతే ఘటనపై పూర్తి వివరాలు తెలియాలంటే అంత హైమాద్ చేతులో ఉంది అంటూ తెలిపారు .హైమద్ నీ మరో హెడ్ కానిస్టేబుల్ ని అడగగా పిటిషన్ వచ్చిన మాట వస్తావని కొందరు అనుమానితుల్ని పిలిపించి విచారించినట్లు తెలిపారు మరికొందరుని విచారించవలసి ఉందని తెలిపారు.




## నేడు పేటలో సిపిఐ ప్రజా చైతన్య యాత్రల ముగింపు సభ

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో నేడు అనగా బుధవారం సిపిఐ ప్రజా చైతనయ్య యాత్రల ముగింపు సభ నిర్వహించనున్నట్లు మండల సమితి ఓ ప్రకటలో తెలిపింది. ఆగస్టు 6న ప్రారంభమైన చైతన్యయాత్ర 12తో ముగుస్తుందని ఈ క్రమంలో సాయంత్రం పేటలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు రాష్ట్ర నాయకులు కూనంనేని సాంబశివరావు, షాబీర్‌పాషా, భాగం హేమంతరావు తదితరులు హాజరౌతారని కావున ప్రజా సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పోలీస్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పడిన నూతన కార్యవర్గం మంగళవారం పోలీస్ కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షి స్తున్నామన్నారు. బి. హేమనాథ్ అధ్యక్షుడు, కె. జగదీష్ ఉపాధ్యక్షుడు, వి. సురేష్ ఉపాధ్యక్షుడు, బి. వీరభద్రం కార్యదర్శి కె. సుధాకర్ సంయుక్త కార్యదర్శి, బి. అప్పారావు నిర్వహణ కార్యదర్శి, టి. నరసింహరావు కోశాధికారి,

**ఈసీ సభ్యులు** :వై. వెంకటేశ్వర్లు వి. హరికృష్ణ కె. సురేష్ టి. జమలయ్య ఎన్. ఎదుకొండలు టి. రేణుక కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

## యోగ సాధనతోనే మానసిక ప్రశాంతత

**విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల...**

**గిరిజన ఆశ్రమ పాఠశాలలో 'యోగవికాస్' ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ...**

మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విద్యార్థులకు చిన్నతనం నుంచే యోగ సాధన అలవాటు చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థిరత్వం, జ్ఞాపకశక్తి మెరుగుపడతాయని యోగవికాస్ ఎన్జీవో ఆర్గనైజర్ వావిలాల కిష్టయ్య పేర్కొన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో యోగవికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతులను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల్లో యోగాను ఒక పాఠ్యాంశంగా చేర్చేందుకు ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు యోగాలో నైపుణ్యం సాధించడం ద్వారా క్రీడా కోటా కింద ఉద్యోగ అవకాశాలు పొందడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించవచ్చని సూచించారు. కార్యక్రమంలో యోగవికాస్ కోఆర్డినేటర్ వావిల్ల రవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని పంచాయతీ

**కారేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఏజెన్సీ గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆయా పంచాయతీల స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.. డ్రై డే కార్యక్రమం నిర్వహించాల్సిన పంచాయతీల్లో నిర్లక్ష్యంగా పనులు నిర్వహించడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న వైనం ఇది సింగరేణి మండలం బాజు మల్లయ్య గూడెం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపోతే రహదారుల పశువులు మేకలు కట్టేస్తున్న పంచాయతీ మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తూ పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.





రహదారి ప్రక్కనే వరద నీరు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయి. చిన్న వర్షం ముసురు అలుముకున్న రహదారులు బురదమయం కావడం పరిపాటయింది. ప్రధానంగా ఈ గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం తో ప్రధాన రహదారి మార్గాలపైనే వరద నీరు నిలిచిపోతుంది. గత రెండు మూడు రోజులుగా వర్షం పడుతున్న క్రమంలో రహదారులు అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ దోమల దోమల నివారణ మందులు స్ప్రే చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ ను వివరణ అడగ్గా ఈరోజు వీలుపడలేదు బుధవారం బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తామని తెలిపారు.

# పేదలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**వైరా టౌన్ ఆగస్టు 11 (ప్రభాతవార్త)**

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిరుపేద లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు



సౌకర్యం, ఉచిత విద్యుత్తు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సబ్సిడీపై యంత్ర పరికరాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాములు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పమ్మి అశోక్, దొడ్డ పుల్లయ్య, గుమ్మా రోశయ్య, మచ్చ బుజ్జి గ్రామ సర్పంచులు వార్డ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడం మించిన భాగ్యం లేదు :డాక్టర్ మురళీకృష్ణ

## రానున్న రోజుల్లో జిల్లాల్లో లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఏర్పాటు

**వైరా టౌన్ ఆగస్టు 11 (ప్రభాతవార్త)**

నిరుపేద ప్రజలకు సేవ చేయడం మించిన భాగ్యం వేరే లేదని ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరా లోని పాత బస్టాండ్ సెంటర్లో మహిళలయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని ఆధ్వర్యంలో లయన్ సెక్రెటరీ సుగ్గల మాధవి విజయ్ దంపతుల కుమార్తెలిఖిత పుట్టినరోజు పురస్కరించుకొని. మంగళవారం వందమందికి పైగా అల్పాహారాన్ని ఆయన పాల్గొని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దారిధ్యానికి దిగువున ఎంతో మంది జీవిస్తున్నారని కనీసం వారికోసం ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో జిల్లాలో లయన్స్ క్లబ్ ట్రస్ట్ ను ఏర్పాటు



చేసి క్లబ్బులో ఉన్న సీనియర్ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రమాద భీమా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మహిళ లయన్స్ క్లబ్ సేవనందించడంలో ముందు కూడా చురుకైన పాత్ర వహించాలని ఆయన సూచించారు. ఈరోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అవని మహిళా సభ్యులను అభినందించారు. కుమారి లికితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావ్, రీజియన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, రీజన్ సెక్రెటరీ వైబుచ్చిరామరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ అవని అధ్యక్షురాలు గద్దెనీరజ, సెక్రటరీ సుగ్గల మాధవి, కోశాధికారి కొదుమూరి భాగ్యలక్ష్మి, లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు కొల్లా రాంబాబు, సెక్రెటరీ కొదుమూరు రవి, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉయ్యూరు రామకృష్ణ, లయన్స్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని దుర్గాప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, నాళ్ళ నాగేశ్వరరావు, అవని మహిళా సభ్యులు నాగమల్లేశ్వరి, సునీత శేషు, రజిని విజయలక్ష్మి శ్రీవాణి విజయ రాణి శ్రావణి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**తల్లాడ ఆగస్టు 11 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై జన్మద్నిన పురస్కరించుకొని మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు అదేవిధంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తల్లాడలో కేక్ కట్ చేసిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక నాయకులు తో పాటు తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంఈఓ ఎన్



దామోదర్ ప్రసాద్ చేత నోట్ పుస్తకాలు పంపిణీ చేయించగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అన్నారుగూడెం మల్లారం బిల్లుపాడు పాఠశాలల్లో కూడా పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు దుండేటి వీరారెడ్డి జిల్లా కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు జక్కంపూడి కిషోర్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి రాయల రాము వెదురు కృష్ణారెడ్డి తుమ్మలపల్లి రమేషసర్పంచులు డి నరసింహారావు మర్సకట్ల ఇందిరా ఎర్రి నరసింహారావు మూకర ప్రసాద్ గణేష్ రవి తాళ్ల జోసెఫ్ అన్నం కోటిరెడ్డి పోతురాజు కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# జర్పల రవీందర్ కు ఉత్తమ అవార్డు



**కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జోగ్గూ డెం గ్రామానికి చెందిన జర్పల రవీందర్ నాయక్ కు ఉత్తమ అవార్డును జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ప్రదానం చేశారు. చైల్డ్ వెల్ఫేర్ అసో సియేషన్ తరపున బెస్ట్ ఎం ప్లాయ్ అవార్డు ను సిపి చేతుల మీదుగా అందుకో వడం జరిగింది. రవీందర్ ఆపరేషన్ ముష్కాన్12 లో భాగంగా125 మందిని బాల కార్మికుల వ్యవస్థ నుండి ఏఐడి ఎన్జీవో సంస్థ ద్వారా కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ గా పనిచేస్తూ ఖమ్మం జిల్లాలో చిన్న పిల్లలను విముక్తులను చేసి చైతన్యపరిచారు. అతని కృషి, పట్టుదలను గుర్తించి ఉత్తమ అవార్డును అంద జేశారు. రవీందర్ నాయక్ కు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డును ప్రదానం చేయడం పట్ల గ్రామస్తులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్లు, ఏఐడి ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయ కులు, గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# గిన్నిస్ బుక్ లో విజేతగా తల్లాడ వాసి రమాదేవి

**తల్లాడ ఆగస్టు 11 ప్రభాతవార్త**



హర్ ఘర్ తిరంగా లాంగేస్ట్ చైన్ ఆఫ్ బంటింగ్ ప్రాజెక్ట్ గిన్నిస్ బుక్ లో తల్లాడవాసి ఓరుగంటి రమాదేవి విజేతగా నిలిచారు విశాఖపట్నంలో మహిళ మన వికాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 40 వేలకు పైగా జాతీయ జెండాలు వుల్వాడి చేతితో తయారుచేసి ప్రదర్శనలో అగ్ర భాగాన నిలవడంతో రమాదేవి గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకున్నారు రమాదేవి ఖమ్మంలోని ప్రైవేట్ పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేస్తున్నారు

# పోలీస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా నరసింహారావు



**తల్లాడ ప్రభాత వార్త**

జిల్లా పోలీస్ అసోసియేషన్ కోశాధి కారిగా నారాయణపురం కు చెందిన తడికమళ్ళ నరసిం హారావు ఎన్నిక య్యారు రఘునాథ్ పాలెం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు కోశాధికారిగా బరిలో నిలవగా విజయం సాధించిన పట్ల పలువురు నరసింహారావును అభినందించగా మంగళవారం సిపి సునీల్ లకు కూడా నరసరావుకు అభినందనలు తెలిపారు



## మున్సిపల్ కార్మికులకు సరుకులు పంపిణీ చేసిన డాక్టర్ మట్ట ,చైర్పర్సన్

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ వీధుల్లోని మున్సిపల్ కార్మికులునిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ వారు పడుతున్న కష్టానికి వెలకట్టలేనిదని మున్సిపల్ పాలకవర్గం కార్మికులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్పాషాలు నిత్యవసర సరుకులు కార్మికులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్



కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమే కాకుండా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్మికులకు స్వయంగా భోజనం వడ్డించి కార్మికులతో కలిసి అధికారులు, కౌన్సిలర్స్, అనధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి సామూహికంగా భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, మట్ట దేవజ్యోతి, వీరివాడఅవర్ణనాగభూషణం, దూదిపాల రాంబాబు, బండారు శరత్, పలువురు కౌన్సిలర్ , కో ఆప్షన్ నెంబర్ ఫయాజ్ అలీ, పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లికాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యుఐ ,నాయకులు,మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు...



## స్వచ్ఛమైన తాగునీటికి భరోసా

**రూ.80 వేలతో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు**

**సీడీప కు కృతజ్ఞతలు తెలిపిన లంకాసాగర్ గ్రామస్తులు**

పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ (సీడీప) సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ రూ.80 వేల వ్యయంతో ఉచిత మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేసింది. సీడీప కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్



కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గ్రామ సర్పంచ్ మండదపు లీలావతి, రెవ. ఎనోష్ కుమార్ లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండదపు లీలావతి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు సీడీప సంస్థ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రెవ. ఎనోష్ కుమార్ స్పందించి మానవతా దృక్పథంతో ఉచితంగా మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సీడీప సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్కు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రెవ. ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమన్నారు. సమాజ సేవను ప్రధాన లక్ష్యంగా సీడీప సంస్థ పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంస్థ ముందుకు సాగుతోందన్నారు. గ్రామంలో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ తాగునీటి సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపిన సీడీప సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సీడీప సంస్థను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తేళ్ల ఆనందరావు, వార్డు సభ్యులు ధర్మసోత్ రాంబాబు, జొన్నలగడ్డ బేబీ, కండె కాంతారావు, అజ్మీర శ్రీనివాసరావు, మాలావత్ ప్రేమ్ కుమార్, మూడు గోపి, పులపాక రవి, శనగోని సోమమ్మ, మూడు రమేష్, జొన్నలగడ్డ సునీత, మూడు రాణి, బాదావత్ నాగేశ్వరరావు, మూడు నరసింహ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

కల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ల జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కొరకు ఒక ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ఆర్థిక సహకారంతో కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి వీలుగా 250 స్టీల్ ప్లేట్లు, మరియు గ్లాసులను కాలేజీలో పంపిణీ చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివే పేద విద్యార్థులకు భోజన వసతి సౌకర్యంగా ఉండేందుకు ఈ విరాళం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు భూక్య రాంబాయి , ఉబ్బని రాంబాబు, గుండ్ల పుల్లారావు, కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్, ఉపాధ్యాయులు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ కు ఫ్యాన్లు, ఏ టు జెడ్ టిఎల్ఎం వితరణ

కల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కోరిక మేరకు కల్లూరు ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ అయిన మెహరాజ్ మహమ్మద్ షఫీ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకి పాఠాలు బోధించుటకు వీలుగాను తన సొంత ఖర్చులతో రెండు ఫ్యాన్లు మరియు ఏ టు జెడ్ టిఎల్ఎం ను హెచ్ఎం వరకా రామారావు, తన తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమక్షంలో వితరణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరు పట్టణ మరియు మండల చైర్మన్లు షేక్ ఉస్మాన్, పొట్రు అర్జున్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, కల్లూరు పురపాలక చైర్మన్ మోహన్ నాయక్ , కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్ , బీసీ సంఘం అధ్యక్షులు ఆళ్ల కుంట నరసింహారావు ,మైనార్టీ నాయకులు ఇబ్రహీం, బాజీ, బాబు హుస్సేన్, ఇమ్రాన్, తురాబల్లి, శ్రీనాథ్, భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళపాటి ప్రసాద్, పెద్దబోయిన శ్రీనివాసరావు , ధారా రంగా, పుర ప్రముఖులు పాల్గొని పిల్లలకు చాక్లెట్లు పంచి విద్యార్థులకు అత్యుత్సాహం కలగజేశారు. పాఠశాల విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి ఏకముక్తకంఠంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఏరియా హాస్పిటల్లో రోగులకు పండ్లు పాలు పంపిణీ

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త



సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సత్తుపల్లి డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ డాక్టర్ ఖాసిం ( ఎండి) డాక్టర్ల సమక్షంలో రోగులకు, బాలింతలకు దయాలసిస్ పేషెంట్లకు 5000 రూపాయలు విలువగల పండ్లు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ సాత్విక్, డాక్టర్ వసుమతి దేవి, తదితరులతో పాటు డివిజన్ కమిటీ సభ్యులు బాల నాగేశ్వరరావు, దుస్సా వెంకటేశ్వరరావు, జి విశ్వనాథం, గోలి వరప్రసాద్ రెడ్డి, సిహెచ్.నాగేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాకల గూడెం లో రక్తదాన శిబిరం

సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త



రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ లైబ్రరీ చైర్పర్సన్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించి రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, ధారావత్ సునీత కృష్ణ , చిన్న శెట్టి మాధవరావు,పాకలగూడెం సీనియర్ నాయకులు మలిశెట్టి మాధవరావు, పఠాన్ మస్తాన్, బషీర్, ఎస్ కే సుభాని, పఠాన్ బాషా, పార్టీ అధ్యక్షులు, మలిశెట్టి శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిన్నంశెట్టి దేవి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తది తరులు, పాల్గొన్నారు.

## విద్యార్థినిలను కరిచిన ఎలుకలు

పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

వసతి గృహం లోని విద్యార్థిని లను ఎలుకలు కరిచి గాయపరిచిన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహంలో ఐదుగురు విద్యార్థినిలను ఎలుకలు కరిచి గాయపరిచాయి. ఈ ఘటనతో విద్యార్థిని లు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హాస్టల్ సిబ్బంది మంగళవారం బాధిత బాలికలను లంకాసాగర్ పిహెచ్సికి తరలించి చికిత్స అందించారు. ఘటనతో హాస్టల్ నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 27న శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం షూటింగ్ ప్రారంభం....



.. రాజాపేట ఆగస్టు: 11 ప్రభాతవార్త

మండలంలోని రేనికుంట సరిహద్దులో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో స్వామి మహత్యాన్ని, భక్తి-ఆధ్యాత్మికత తో పాటు ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిస్తున్న శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం సినిమా షూటింగ్ లోని పాట చిత్రీకరణ ఆగస్టు 27వ తేదీ గురువారం ఘనంగా ప్రారంభం కానుంది. భారీ తారాగణంతో ప్రత్యేకంగా రూపొందించిన పాటను చిత్రీకరించనున్నారు. ఈ పాటతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. పాట చిత్రీకరణ కోసం ప్రత్యేకంగా భారీ సెట్, ఆకట్టుకునే కొరియోగ్రఫీతో పాటు ప్రేక్షకులను అలరించేలా గ్రాండ్ విజువల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. కలియుగంలో శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం, భక్తుల విశ్వాసం, ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అంశాలను ఆసక్తికరమైన కథనంతో ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు.

భక్తి, భావోద్వేగం, వినోదం, ఉత్కంఠ వంటి అంశాల సమ్మేళనంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి పెద్ది కె. ఈశ్వర్ దర్శకత్వం ,ఉమా హర్నాథ్, లు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కథ, మాటలు, రచనకు రవీందర్ అల్వాల్ పనిచేస్తున్నారు. సంగీతాన్ని కిషన్ ఖవాడియా అందిస్తున్నారు. టైటిల్ లాంచ్. త్వరలోనే సినిమా ఆడియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. చిత్ర పరిశ్రమ లోనూ, భక్తుల్లోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. భక్తి, మహత్యం, వినోదం కలగలిపిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందిస్తుం దని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సినిమా ద్వారా ఈ సినిమా ద్వారా బ్లడ్స్ అండ్ బ్లూమ్ స్కూల్ శశి భూ షణ్ లు, సినిమా ద్వారా మాస్టర్ అకుల్, పరిచయం కాబోతున్నారని తెలిపారు. కార్యక్రమం లో దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఎల్లారెడ్డి బద్రీనాథ్ నాగిరెడ్డి రాఘవేందర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయ అర్చకులు గోత్రనా మార్చనలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

## బోర్లు ఎండి పోతున్నాయి ...పెట్టుబడులు మీద పడ్డాయి..

రాజాపేట, ఆగష్టు 11 ప్రభాతవార్త

లెనినో ప్రభావం రైతు నెత్తిన పిడిగు నెట్టింది. రాజాపేట మండల వ్యాప్తంగా మోతాదు వర్షపాతం నమోదు కావడంతో చెరువుల్లో చుక్క నీరు వచ్చి చేరలేదు. మండలంలో 10 చెరువులు, 36 కుంటలు ఉన్నాయి. రాజాపేట, సింగారం, జాల, కురారం, పాముకుంట, మల్లగూడెం, నమిల, దూదివెంకటాపురం, బొందుగుల, చల్లూరు, సోమారం చెరువుల్లో చుక్కనీరు వచ్చి చేరకపోవడంతో చెరువు ఆయకట్టు వరి సాగుకు నోచుకోలేదు. చెరువులు నిండితే వరి సాగు చేద్దామనుకున్న రైతులకు బోర్లు ఎండిపోతుండడంతో నిరాశే మిగిలింది. ఎలాంటి జల వనరులు లేని ఈ ప్రాంతంపై వరుణుడు కరుణ చూపాలని రైతులు వేడుకుంటున్నారు. దశాబ్దాలుగా రైతులు చెరువుల నింపాలని ఏదో రకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్న ప్రభుత్వాలు కరుణించకపోవడంతో వారి ఆశలు గల్లంతవుతున్నాయి. నీటి లభ్యతను బట్టి పంటలు...నీటి లభ్యతను బట్టి పంటలు వేయాలని ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు సూచిస్తున్నప్పటికీ రైతులు ఆసక్తి చూపడం లేదు. పత్తి, మొక్కజొన్న, కంది ఇతర ప్రాంతాలకు కోతుల బెడద అడవి పందుల బెడదతో రైతులు ఆ వైపు మొగ్గు చూపడం లేదు. దీంతో తక్కువ మోతాదులోనైనా సరే వరి పంటనే వేయాలని ఆసక్తితో ఉన్నారు. బోర్లలో నీరు తక్కువ వస్తుండడంతో రైతుకు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారినది. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేసినట్లు రైతులు తెలుపుతున్నారు. రెడ్డి చెరువు నిండితేనే రాజాపేటకు మహర్దత పాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి ఎనిమిది కిలోమీటర్లు కాలువ ద్వారా సింగారం పైన ఉన్న రెడ్డి చెరువు జాల, కుర్రారం చెరువులు నిండుతాయని రాజపేటలో గొలుసు కట్టు చెరువుల నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు సమృద్ధిగా చేరి మహర్దశ ఏర్పడుతుందన్నారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి రాజాపేట గొలుసుకట్టు చెరువులకు నీరు చేరేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "తపాస్‌పల్లి నీటితో రాజాపేట చెరువులు నింపాలి.. గొలుసుకట్టు వ్యవస్థను పునరుద్ధరించాలి" అని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు."

# 28వ వార్డులో సీపీఐకి షాక్..!

## మంత్రి పొంగులేటి సమక్షంలో అక్కినేపల్లి కాంగ్రెస్‌లో చేరిక.. మరికొంతమంది కాంగ్రెస్‌లోకి!



ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో సీపీఐకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అక్కినేపల్లి దేవయ్యాచారి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ విజయానికి దేవయ్యాచారి కీలకంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం సీపీఐకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా దేవయ్యాచారి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నాయకత్వంలోనే ప్రాంతంతో పాటు తన 28వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు 28వ వార్డులో సక్రమంగా అమలు కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేవయ్యాచారి పేర్కొన్నారు.

## ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించాలి

### పీఆర్టీయు మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు




కూసుమంచి, ఆగష్టు 11 (ప్రభాతవార్త ) :

పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నూతన పీఆర్సీని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతోందని పిఆర్టియు కూసుమంచి మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన పీఆర్టీయు మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించి సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేసి, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ నెల 17న ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాకు మండలంలోని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యతను ప్రదర్శించి, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ఎం. సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వి. రమణ, ఉపాధ్యక్షులు సాదే వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

నేలకొండపల్లి, ఆగష్టు 11 ప్రభాతవార్త:



పంచాయతీ ఆపరేటర్ల కు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పంచాయతీ ఆపరేటర్ల సంఘం నాయకులు బి. నవీన్ డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి ఎం. శ్రీనివాసరావు లకు పంచాయతీ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా బి. నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పంచాయతీలలో పారదర్శక సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ. వైద్య ఖర్చులు, ఇంటి అద్దెల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆపరేటర్ల సంఘం నాయకులు షేక్. అప్సర్, టి. సునీత, కె. దివ్వ, టి. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను వెంటనే విడుదల చేయాలి




నేలకొండపల్లి, ఆగష్టు 11 ప్రభాతవార్త:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పి. డి. ఎస్. యు జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ జరిగిన. సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీని పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నదని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. విద్యార్థుల, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో పి. డి. ఎస్. యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యు నాయకులు నరసింహ, శ్రీకాంత్, మధు, సిద్దు, ప్రభు, మహేష్ బాబు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### 11 నుంచి 31 వరకు స్వీకరణ

డిబూర్గంపహాడ్, ప్రభాతవార్త:

ట ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి ఈ నెల 11వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి మంగళవారం తెలిపారు. అర్హులైన వారు తమ గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులతో పాటు కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

